

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శనివారం 16 మార్చి 2024 పేజీలు 12

ప్రకాశం బాపట్ల


## సువర్ణాక్షరాలతో లిఖించేలా బొప్పూడి



# ప్రజాగళం

**సభను విజయవంతం చేయాలని కూటమి పిలుపు**

**రాష్ట్రానికి జగన్ పీడ విరగడ కాబోతోందన్న నేతలు**

**ఏర్పాట్లు పరిశీలనలో అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, పాతూరి**

సూర్యప్రతినిధి, ఒంగోలు

టీడీపీ- జనసేన- బీజేపీ కూటమి ఆధ్వర్యంలో చిలకలూరిపేట బొప్పూడిలో ఈనెల 17న నిర్వహించనున్న చారిత్రాత్మక ప్రజాగళం బహిరంగ సభకు మూడు పార్టీల ముఖ్యనేతల సారధ్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సభా ప్రాంగణంలో పనులను టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, జనసేన పిఎసి ఛైర్మన్ నాదెండ్ల మనోహర్, బిజెపి రాష్ట్ర కార్యదర్శి పాతూరి నాగభూషణం శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ప్రధాని మోడీ హాజరుకానున్న ఈ సభను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కదలిరావాలని ముఖ్యనేతలు పిలుపునిచ్చారు. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో రాష్ట్రం కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పని చేయాలని నిర్ణయించాయి. ఈనెల 17వ తేదీ జరగనున్న ప్రజాగళం సభకు ప్రధానిమోడీ హాజరువుతున్నారు. బొప్పూడి ప్రజాగళం సభ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడుతుందని పేర్కొన్నారు. మూడు పార్టీల ఆధ్వర్యంలో మొదటిసారి ఈ సభ జరుగుతోందని, ఏపీ చరిత్రలో అనేక పార్టీలు పొత్తులు పెట్టుకున్నాయని, రాష్ట్ర భవిష్యత్ కోసమే మూడు పార్టీలు పొత్తు జరిగిందన్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రజలు పొత్తును ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రాభివృద్ధిని

మిగతా 3లో

## ఎలక్షన్‌ని గెలిపించండి..
# అభివృద్ధి బాధ్యత నాది

**తెదేపాలో చేరిన యర్రగొండపాలెం వైకాపా నేతలు**

**పసుపు కండువాకప్పి ఆహ్వానించిన నారా లోకేష్**

సూర్యప్రతినిధి, ఒంగోలు

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గానికి చెందిన పలువురు వైసీపీ నేతలు యువనేత లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరారు. శుక్రవారం పలువురు వైసిపికి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ఉండవల్లి నివాసం వద్దకు రాగా, వారందరికీ యువనేత లోకేష్ పసుపుకండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం చంద్రబాబు నాయకత్వంపై నమ్మకం ఉంచి పార్టీలో చేరేవారందరికీ పార్టీ తలుపులు తెరిచే ఉంటాయని

మిగతా 3లో





6 లో...

# మీ రక్షణకు నాది గ్యారెంటీ

**కొత్తగా వచ్చిన వ్యక్తులు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి**

**శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే ఎవరిని ఉపేక్షించను**

**సోదరుడు రాజేష్‌తో కలసి ప్రచారం కార్యక్రమాల్లో పాల్గొంటాం**

**దివి శివరాం, పోతుల రామారావు, పార్టీ సీనియర్ల సలహాలతో ముందుకెళతా**

**కందుకూరులో గెలిచి పార్టీకి గిఫ్ట్ ఇస్తాను: ఇంటూరినాగేశ్వరరావు**

# వాలంటీర్లను కలెక్టర్ అడ్డుకునేనా?

**ప్రజాధనంతో పార్టీ వ్యక్తులను వాలంటీర్లుగా నియమించారు.. ప్రజల డేటాను వాలంటీర్లు సేకరించడం చట్ట విరుద్ధమని విపక్షాలు గొంతెత్తాయి.. కానీ ఎన్నికలు సమీపించడంతో జిల్లాలో వాలంటీర్లను దేవుళ్లతో సమానంగా అధికార వైకాపా మొక్కుతుంది.. వారిని ప్రసన్నం చేసుకునేందుకు గిఫ్టులు, డబ్బులు ఎరగా వేసింది.. చివరికి జిల్లా వ్యాప్తంగా ఎవరు ఏ పార్టీ లెక్కలు తేల్చాలని తాజాగా ఆదేశాలు.. ఎన్నికల నిర్వహణలో వాలంటీర్ల ప్రమేయం ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశించినా కలెక్టర్ సైతం వాలంటీర్లను అడ్డుకోవాలంటే అధికార పార్టీ అడ్డుపడే పరిస్థితి నెలకొంది. ఇక ఉన్నతాధికారులు, ఎన్నికల సంఘం ఆదేశాలు అమలవుతాయనే అనేది ప్రశ్నార్థంగా మారింది.**

సూర్యప్రతినిధి, ఒంగోలు

సార్వత్రిక ఎన్నికలకు మరో కొన్ని గంటల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి రానుంది. కానీ అడ్డదారిలో ఎన్నికల్లో పాగా వేసేందుకు వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ వాలంటీర్లతో నాటకం ఆడుతుంది. ఇప్పటికే వాలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి అధికార పార్టీ నాయకులు తమ చెప్పుచేతల్లో పెట్టుకున్నారు. ఇదే సమయంలో ప్రతి ఇంటిలో



వాలంటీర్లకు పంపిణీ చేసేందుకు సిద్ధంగా గిఫ్ట్‌లు

ఓటర్ల కదలికలపై వాలంటీర్ల ద్వారా నిఘాను పెట్టారు. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల సంఘం ప్రయత్నిస్తుంటే వాలంటీర్ల ద్వారా నిఘా వ్యవస్థ పని చేయడం చర్చనీయాంశంగా మారింది. వైకాపాకు వాలంటీర్ల నియామకం తరువాత ఆ పార్టీ ద్వితీయశ్రేణి నాయకులు తమ పెత్తం లేదని పార్టీకి దూరమయ్యారు. అప్పటినుంచి వాలంటీర్ల పైనే వైకాపా ఆశలు పెట్టుకుంది.

మిగతా 3లో

**వైకాపాకు దేవుళ్లుగా మారిన వైనం**

**వాలంటీర్ల ప్రసన్నం కోసం నేతల పొర్లు దండాలు**

**వాలంటీర్లకు గిఫ్టులు, డబ్బులు పంపిణీ**

**ప్రజాధనంతో పార్టీ వ్యక్తులుగా వాలంటీర్లు**

**సిఎస్, ఎన్నికల సంఘం ఆదేశించినా వాలంటీర్లపై కలెక్టర్ చర్యలు తీసుకోకుండా అధికార పార్టీ అండ**

**సిఎస్, ఈసి ఆదేశాలు అమలయ్యేనా?**

**ఎన్నికల్లో వాలంటీర్ల ప్రమేయం లేకుండా వారి కార్యకలాపాలు నిలుపుదల చేయాలని డిమాండ్**



12 లో...

## రాష్ట్రం బాగుండాలంటే టిడిపి రావాలి

జడ్.మేకపాడులో జరిగిన చేరికల కార్యక్రమంలో ఎమ్మెల్యే స్వామి, సత్య

## దామచర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం

దామచర్ల సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్న 21వ డివిజన్ వైకాపా నాయకులు



7 లో...

## విద్యార్థులకు పరీక్ష కిట్స్ పంపిణీ



బాపట్ల రూరల్, మేజర్న్యూస్: బాపట్ల మండలం వెదుళ్ళపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్, బదిరుల ఆశ్రమ పాఠశాల, వివేక విద్యా ఆశ్రమం హై స్కూల్ లో చదువుతున్న 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని కిండర్ హిల్స్ చారిటబుల్ ట్రస్ట్ వెదుళ్ల పల్లి వారి సౌజన్యంతో మొత్తం 205 మంది విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేశారు. ప్రధానోపాధ్యాయులు జయ కుమార్, బి. అరుణ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మంచి విజయాన్ని అభ్యసించి, మంచి మార్కులు సంపాదించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయుడు సుబ్బారెడ్డి, కిండర్ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇండోర్ సబ్ స్టేషన్ శంకుస్థాపన పూజలో పాల్గొన్న కోన



బాపట్ల టౌన్, మేజర్న్యూస్: బాపట్ల పట్టణం తహసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో 13/11 కె.వి ఇండోర్ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ సభ్యుడు కోన రఘుపతి. ఈ కార్యక్రమం లో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ వివిధ హోదా అధికారులు, సివిల్ కాంట్రాక్టర్ జంపని శ్రీనివాసరావు, ఎలక్ట్రికల్ వర్క్స్ ప్రైవేట్ కాంట్రాక్టర్ ప్రసాదం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## 493 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్, మేజర్న్యూస్:నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన పార్టీ ఉమ్మడి ఎం.ఎల్.ఏ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు నేడు 493 వ రోజు బాపట్ల కి చెందిన నన్నపనేని రమేష్ బాబు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి మనవడు,మనవరాల్లు మణి చంద్ర నాగసాయి - దేవి రమ్య - మైత్రియు సహకారంతో దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేశారు.

## వైసీపీ వీడి టీడీపీలో చేరికలు



బాపట్ల రూరల్,మేజర్న్యూస్:బాపట్ల మండలం మరుప్రోలువారి పాలెం గ్రామ వాసులు 15మంది వైసిపీ కార్యకర్తలు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు క్లస్టర్ ఇంచార్జ్ కావూరి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కోకి శ్రీనివాస్ రెడ్డి, మరుప్రోలు శ్రీనివాస్ రెడ్డి, ఆసోది పెద్ద శివారెడ్డి, ఆసోది శివన్నారాయణ రెడ్డి, బాల నరేష్ రెడ్డి, ఆ సోది అంజిరెడ్డి, నాయుడు నాగరాజు రెడ్డి, కోకి శ్రీనివాస్ రెడ్డి, నాయుడు మహేష్ రెడ్డి, నాయు డు లక్ష్మీనారాయణ రెడ్డి, నాయుడు కళ్యాణ్ రెడ్డి, పిట్టు ప్రసాద్ రెడ్డి, కోకి సుబ్బారెడ్డి, గునిమిని హరికృష్ణ రెడ్డి, కల్లి ఈశ్వర్ బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశనచేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలోకి చేరారు.

# వ్యవసాయ రంగం అభివృద్ధికి అధికారులు కలిసి పనిచేయాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

బాపట్ల, మేజర్న్యూస్: ఖరీఫ్ సీజన్ లో పంటల సాగు విస్తరణకు అధికారులు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని స్పందన సమావేశం మందిరంలో నిర్వహించారు.వ్యవసాయ రంగం అభివృద్ధికి అధికారులందరూ కలిసిపనిచేయాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. వేసవిలోని ఖరీఫ్ పంటలకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. 25 మండలాలు, 410 ఆర్.బి.కె. స్థాయిలోనూ సమావేశాలు నిర్వహించామన్నారు. వర్షాభావ పరిస్థితులను అధికారులు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. 15 రకాల పంటలు బాపట్ల జిల్లాలో సాగు చేస్తుంటే కొంతమేర సాగు విస్తరణ తగ్గిందన్నారు. ప్రస్తుతం రబీ సీజన్ లో 2.95 లక్షల ఎకరాలలో పంటలు సాగవుతున్నాయన్నారు. కోత దశకు వచ్చిన పంటలకు మద్దతు ధర కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మార్కెటింగ్



శాఖ కింద జిల్లాలో 43 గోదాములు నిర్మిస్తుండగా ప్రస్తుతం 23 గోదాములు పూర్తి అయ్యాయన్నారు. మిగిలిన వాటిని సత్వరమే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ఈక్రాప్ బుకింగ్ 98.91 శాతం నమోదయ్యిందన్నారు. ఈకేవైసీ ప్రక్రియ 95.56 శాతం నమోదుపై కలెక్టర్ ఆరా తీశారు. జె.పంగులూరు, కొల్లూరు, రేపల్లె మండలాలలో ఈకేవైసీ ప్రక్రియ జాప్యంపై సదరు అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. బోర్ల కింద సాగు చేపట్టిన పంటలకు నష్టం జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పి.రంజిత్ బాషా స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో జల వనరులు తగ్గుముఖం పట్టాయన్నారు. బోర్లపై ఆధారపడి పంటలు సాగు చేసిన రైతులను ఆదుకోవాలన్నారు. మిగ్ జాం తుపాను సమయంలో రైతులకు నష్టం జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు చేసిన సేవలను ఆయన కొనియాడారు. తుపాను ప్రభావం ఉన్నప్పటికీ రైతులకు భారీగా నష్టం జరగకుండా వ్యవసాయ అధికారులు సమయస్ఫూర్తితో పనిచేశారని కితాబిచారు. ఆర్.బి.కె. సిబ్బంది నుంచి జిల్లా స్థాయి వరకు నష్ట అంచనాల సర్వే ప్రక్రియ వేగంగా చేపట్టారన్నారు. రైతులకు మేలు జరిగేలా అధికారులు కృషి చేశారని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ డిడి విజయనిర్మల, ఉద్యానవన శాఖ ఏడి జెన్నమ్మా, ఏపీఎంఐపీ పీడీ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది కలుగుతుంది సీసీ రోడ్డును ఆపండి

రేపల్లె, మేజర్న్యూస్: రేపల్లె మండలం బేతపూడి శివారు తురకపాలెం గ్రామం లో సిసి రోడ్డు వేస్తూ పంట కాలలోకి వేయడం జరుగుతుందని తద్వారా మా రైతులకు ఇబ్బందులు కలుగుతుందని ఆ కాలవకు సంబంధించి పంట పొలాల రైతులు మా కాలవ మాకు చూయించి మీ రోడ్డు వేసుకోమని కోరుతున్నారు. రైతులు వీఆర్వో దగ్గరికి ఎండిఓ కు వెళ్లి చెప్పడం జరిగిందని అయినా కానీ కాంట్రాక్టర్ పట్టించుకోకుండా కాలువలో వాలు వేసేసి పని మొదలుపెట్టి పనులు చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బేతపూడి సచివాలయంలో రైతులందరూ చెప్పిన కాంట్రాక్టర్ పట్టించుకోకుండా పనులు మొదలు పెడుతున్నారని రేపు 3 గ్రామాల వాళ్లు చెరువులో నీటిని వాడుకుంటారని పశువులకు గేదలకి గొర్రెలు ఎండాకాలం ఆ చెరువును ఉపయోగించుకుంటే దీన్ని పట్టించుకోకుండా రేపు చెరువుకి నీళ్లు వెళ్ళాలి అన్న పంట పొలాలకు నీళ్లు వెళ్ళాలన్నా ఇబ్బందికరంగా ఉంటదని రైతులు ఇంకా



ఎవరికి చెప్పాలి అని కాంట్రాక్టర్ ని అడిగితే అతను పట్టించుకోకుండా తన పని చేసుకోబోతున్నారు రైతులందరూ ఏం చేయాలని రానున్న కాలంలో ఈ కాల్వ కింద వ్యవసాయ చేయాలన్న సాగునీరు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని అధికారులు ఇప్పటికైనా గుర్తించి రైతుల సమస్యలపై స్పందించి ఆ సీసీ రహదారిని రైతులకు ఇబ్బంది లేకుండా నిర్మించాలని కోరుతున్నారు.

## జగనన్న ప్రభుత్వంలో అందరికీ ఇళ్ల స్థలం



రేపల్లె, మేజర్న్యూస్: జగనన్న ప్రభుత్వంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలం అందిస్తున్నామని సింగ్ పాలెం గ్రామ సర్పంచ్ రమాదేవి అన్నారు శుక్రవారం పంచాయతీ పరిధిలో ఇంటి స్థలం వచ్చిన లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన పత్రాలను అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీలు పార్టీలకతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అంతేకాకుండా వారి గృహాలు నిర్మించుకోవటానికి కూడా తమ వంతు తాము సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు రానున్న వేసవి కాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ సహకారంతో జల జీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామంలో ఎప్పటినుంచో సమస్యలుగా మారిన రహదారులు కూడా సిసి రోడ్లు వేయించామని తెలిపారు. గతంలో పంచాయతీలో పేరుకుపోయిన అనేక సమస్యలను తాము అధికారం చేపట్టిన తర్వాత పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటలక్ష్మి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# మాజీ సైనికుడు కి నివాళులర్పించిన తాండ్ర

బాపట్ల రూరల్, మేజర్న్యూస్: బాపట్ల మండలం హైదరపేట గ్రామంలో ఇటీవల యాక్సిడెంట్ కారణంగా స్వర్గస్తులైన మాజీ సైనికుడు కాండ్రు కిరణ్ కుమార్ ఆదరణకూడిక లో బాపట్ల జిల్లా మాజీ సైనికుల తో కలిసి పాల్గొని నివాళులు అర్పించిన బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు.దేశానికి సేవ చేయటంలో వెనుకంజ వేయకుండా భారత మిలటరీ దళాలలో నుండి సేవా నివృత సైనికుడు హైదరపేట వాస్తవ్యుడు కాండ్రు కిరణ్ కుమార్ దురదృష్టవశాత్తు యాక్సిడెంట్ లో మరణించటం బాధాకరం అని బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు అన్నారు. ఆదరణ కూడిక లో పాల్గొన్న మాజీ సైనికుల తో కలిసి కిరణ్ కుమార్ సైనికుడిగా దేశానికి అందించిన సేవలు గురించి గుర్తు చేసుకొని కొనియాడారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.భవిష్యత్తు లో అన్ని విషయాలలో



అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అంతిమంగా కిరణ్ కుమార్ కు జోహార్లు అర్పించి భారత మాతకు జేజేలు పలికారు. బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆదిశేష రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు వెంకటేశ్వర్లు, కృష్ణారావు, కే ఆంజనేయులు, చంద్ర మోహన్, జిడుగు శ్రీనివాసరావు, బొడ్డు రమేష్, రుక్మదర రావు, కోకి ధర్మారెడ్డి, అట్ల శివ కేశవ రెడ్డి, బోలగాని శ్రీనివాసరావు, ప్రసాద్, పిట్టి శింగా రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.

# సి.ఏ.ఏ.సవరణ చట్టాన్ని వెనక్కి తీసుకోవాలి




రేపల్లె, మేజర్న్యూస్: ముస్లిం మైనార్టీల ఉనికికి ప్రమాదం తీసుకువచ్చే (సిఎఎ)పౌరసత్వ సవరణ చట్టం నింబం దనలను తక్షణమే వెనక్కీ తీసుకోవాలి సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి మణిలాల్ డిమాండ్ చేశారు. శుక్రవారం రేపల్లె ఓల్డ్ టౌన్ పెద్ద మసీదు వద్ద సిఎఎ నీ తక్షణమే వెనక్కి తీసుకోవాలంటూ సిపిఎం పార్టీ, లౌకిక పరిరక్షణ వేదికగా ప్రచారం నిర్వహించినా సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పౌరసత్వం విషయంలో 2014 ముందు ఈ దేశంలోకి వచ్చిన ముస్లిం ఇతరులుకి అంటే హిందువులు, సిక్కులు, బౌద్ధుల,జైనులు,పార్సీలు, క్రైస్తవులు కి పౌరసత్వం కల్పిస్తామని, ముస్లింలుగా ఉన్న బాంగ్లాదేశ్,పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాల నుండి వలస వచ్చినా ముస్లింలకు పౌరసత్వం ఇవ్వమని నిబంధనలను నోటి పై చేయడమంటే ముస్లిముల ఉనికికి ప్రమాదం, దేశంలో రాజ్యాంగం కల్పించిన పౌరసత్వ హక్కులు ఇతర హక్కులు పై దాడి చేయటంమే అన్నారు,గతంలో దేశంలో 11 సంవత్సరాలు నివసించాలని నిబంధన ఉండేది,దేశంలోనే పుట్టినా అందరికీ పౌరసత్వం వచ్చేది.2019లో తీసుకొచ్చినా పౌరసత్వ సవరణ చట్టాన్ని ప్రజలందరూ ఐక్యంగా తిప్పికొట్టడంతో అప్పుడు వెనక్కి తగ్గి,ఎన్నికల ముందు సిఎఎ తీసుకురావడం ఎన్నికల్లో భాగంగా ప్రజల మధ్య చీలి కలు తీసుకురావడమే అని విమర్శించారు. మైనార్టీ లను ఉద్ధరిస్తానని రోజూ ప్రకటనలు ఇచ్చే రాష్ట్రంలో ప్రధాన రాజకీయపార్టీలు ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.దేశంలో మైనార్టీలపై మెజార్టీ మతస్తులను రెచ్చగొట్టి ఉద్రిక్తతలను సృష్టించాలను కున్న బిజెపితో కలిసి తెలుగుదేశం లౌకికవాదం ఎలా కాపాడుతుందో ప్రజలకు చెప్పాలి,బిజెపి దురాగతాల ను ప్రశ్నించకుండా వైసిపి మైనార్టీలను ఎలా రక్షిస్తుందో చెప్పాలన్నారు అపుడే రాష్ట్రంలో మైనార్టీలా ఓట్లు అడగాలి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం కులం,మతం, రంగు, జాతి, ప్రాంతం,భాష అధారంగా ఎవరిపట్ల వివక్ష ఉండకూడదు,కానీ సిఎఎ మత ప్రాతిపదికన వివక్ష పాటిస్తోంది.రాజ్యాంగంలోని 19వ అధికరణం మతపరమైన స్వేచ్ఛ ఇస్తున్నప్పుడు ముస్లిములకు తప్ప ఇతరులకు పౌరసత్వం ఇస్తామని చెప్పడం రాజ్యాంగ ఉల్లంఘనా అవుతుందన్నారు. రాజకీయ వ్యూహంతో ప్రజలని రెచ్చగొట్టడానికి ఇదంతా చేస్తోందని అర్థమవుతుందని కావున రాజ్యాంగ మౌలిక సూత్రాలపై దాడి చేస్తున్న సిఏఏ నోటిఫికేషన్ నీ తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఎం రేపల్లె పట్టణ నాయకులు కే.ఆశీర్వాదం కేవీ. లక్ష్మణరావు,బి.ఆగస్టిన్,వై.నవీన్,ఓల్డ్ టౌన్ మసీద్ ముస్లిం పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## ఎరిక్షన్‌ని గెలిపించండి.. అభివృద్ధి బాధ్యత నాది



మొదటి పేజీ తరువాయి లోకేష్ అన్నారు. యర్ర గొండ పాలెం నియోజకవర్గంలో ఎరిక్షన్ బాబును మంచి మెజారిటీతో గెలిపించి తమవద్దకు తీసుకురావాలని, నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని చెప్పారు. పార్టీలో చేరినవారిలో పుల్లలచెరువు మండల పార్టీ కన్వీనర్ బోగులు వెంకటసుబ్బారెడ్డి, సర్పంచులు చిన్నపురెడ్డి రమణారెడ్డి, ఆవుల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ మాగులూరి సామేలు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బోళ్ల పోలిరెడ్డి తదితరులు పార్టీలో చేరారు.

## వాలంటీర్లను కలెక్టర్ అడ్డుకునేనా?

**మొదటి పేజీ తరువాయి** వాలంటీర్లు అంటే వైకాపాకు దేవుళ్ల లెక్కన మారడంతో ప్రకాశం జిల్లాలోని వాలంటీర్లందరికీ అధికార పార్టీ నాయకులు గిఫ్టులు, డబ్బులతో ప్రసన్నం చేసుకున్నారు. ఎన్నికలను వాలంటీర్లు ప్రభావితం చేసే అవకాశాలు ఉండటంతో వారిని ఎన్నికలకు సబంధించిన ప్రతి విధి నుంచి దూరంగా పెట్టాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఆదేశించినా జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం వాలంటీర్లపై చర్యలు తీసుకోగలరా వారిని తప్పించి స్వేఛ్చాయుత పరిస్థితుల్లో ఎన్నికలు నిర్వహించగలరా అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. దీనికి కారణం వాలంటీర్లపై చర్యలు తీసుకున్నా, విధులకు దూరంగా ఉంచినా అధికార పార్టీ నాయకులు వాలంటీర్లకు అండగా నిలబడి ఎన్నికల్లో లబ్దిపొందేందుకు సిద్ధమయ్యారనేది వాస్తవం. ఇలాంటి పరిస్థితుల్లో కలెక్టర్ ఏ మేరకు వాలంటీర్లను ఎన్నికల ప్రక్రియ నుంచి దూరం పెట్టగలరనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వాలంటీర్లపై ప్రభుత్వ యంత్రాంగం నిఘా ఉంచి వారికి ఇచ్చినపూర్తి విధులను రద్దు చేయాలని పలువరు డిమాండ్ చేస్తున్నారు.

## సువర్ణాక్షరాలతో లిఖించేలా బొప్పూడి 'ప్రజాగళం'

**మొదటి పేజీ తరువాయి** కాంక్షించే వారంతా ప్రజాగళం సభలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు కావాల్సిన రవాణా, భోజనం, తాగునీరు వంటి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతోందని, జగన్ పాలనలో 5 కోట్ల మంది ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికల షెడ్యూల్ వెలువడటంతో జగన్ పీడ రాష్ట్రానికి విరగడ కాబోతోందన్నారు. అధికారులు స్వేచ్ఛగా పని చేయాలని, రేపు సాయంత్రం నుంచి ప్రజాస్వామ్యాన్ని పునరుజ్జీవింపచేసుకుని ఎన్నికలకు సన్నద్ధమవుదామని కోరారు.

జనసేన పీఏసీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, బీజేపీ నేతృత్వంలో ఏర్పాటయ్యే ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుంది. బొప్పూడి సభలో రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలి. జాతీయస్థాయిలో నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. సభా ఏర్పాట్లకు పోలీసు డిపార్ట్‌మెంట్ కూడా సహకరించాలి. రేపు ఎన్నికల కోడ్ వస్తుంది. ఇప్పటివరకు వైసీపీ ప్రభుత్వం ఎన్నో ఇబ్బందులకు గురిచేసింది. ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి సభను విజయవంతం చేస్తారని భావిస్తున్నాం.

బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పాతూరి నాగభూషణం మాట్లాడుతూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో మూడోసారి అధికారం చేపట్టబోతున్నారు. ఏపీలో కూడా 2014లో ఏవిధంగా మోడీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేతృత్వంలో అభివృద్ధి సాధించామో మళ్లీ అది పునరావృతం అవుతుంది. దేశ అభివృద్ధి కోసం బీజేపీ పని చేస్తుందని మోడీ చెప్పారు. అందుకే ఎన్డీయేలో వివిధ పార్టీలను ఆహ్వానించడం జరిగింది. సింహం సింగిల్‌గా వస్తుందని వైసీపీ నేతలు చెబుతున్నారు. 17 తర్వాత ఏం జరుగుతుందో మీరే చూస్తారు. ప్రజాగళం సభ వైసీపీకి విషగళంగా మారుతుంది. రాష్ట్రాభివృద్ధి కోసం 17న జరగనున్న సభను ప్రజలంతా విజయవంతం చేయాలని కోరారు. మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ వైసీపీకి అభ్యర్థులు కూడా దొరకడం లేదు. వైసీపీ ఇంఛార్జ్‌లు దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. ఓటమి ఖాయమనే భయందోళనలో ఆ పార్టీ నేతలు ఉన్నారు. గతంలో ఎప్పుడూ ప్రజలు ఎన్నికల కోడ్ కోసం ఎదురుచూడలేదు. ప్రజాస్వామ్య పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు. 175కి 175 సీట్లలో కూటమి విజయం సాధిస్తుంది. చిలకలూరిపేట సభ చరిత్ర సృష్టిస్తుంది. 2014లో నా ఆధ్వర్యంలో సభ నిర్వహించి విజయదుందుభి మోగించాం. ఇప్పుడు అదే సెంటిమెంట్ రిపీట్ కాబోతోంది. పండుగ వాతావరణంలో జరిగే ప్రజాగళం సభకు ప్రతి ఒక్కరు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు, టిడిపి సీనియర్ నాయకులు టీడీ జనార్ధన్, నన్నపనేని రాజకుమారి, కొమ్మారెడ్డి పట్టాభిరాం, జనసేన నాయకులు కళ్యాణం శివశ్రీనివాస్ (కెకె) తదితరులు పాల్గొన్నారు.

## 46వ డివిజన్‌లో 'స్త్రీ శక్తితో శచీదేవి'

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 46వ డివిజన్ పరిధిలో 'స్త్రీ శక్తితో శచీదేవి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఇప్పటి వరకు డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ జరగాల్సిన పనుల గురించి తెలుసు కొని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. మరల బాలినేని శ్రీనివాస రెడ్డిని శాసనసభ్యులుగా గెలుపొందించుకొని తద్వారా మరలా ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఎన్ను కోవాల్సిన బాధ్యత మన మీద ఉందని ప్రజలకు తెలియజేశారు.

## గుంటూరులో నేడు నాదెండ్ల బ్రహ్మయ్య సంస్మరణ సభకు తరలిరండి

### కరపత్రాలు ఆవిష్కరించిన దళిత నేత నీలం నాగేంద్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్ : శనివారం గుంటూరు అంబేద్కర్ భవన్లో జరిగే కామ్రేడ్ నాదెండ్ల బ్రహ్మయ్య సంస్మరణ సభకు దళిత బహుజనులు హాజరుకావాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఒంగోలులోని తన కార్యాలయంలో నాదెండ్ల బ్రహ్మయ్య సంస్మరణ సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేంద్రరావు మాట్లాడుతూ నాదెండ్ల బ్రహ్మయ్యను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చంద్ర ముతా గుంటూరు మాదాల నారాయణస్వామి భవన్లో ఉరేసి చంపి, కాలవలో పడేసారన్నారు. చర్చలకు పిలిచి బ్రహ్మయ్యను చంపిన ప్రజాపంధా కంటే, కక్షల కొద్దీ ఎదురు నిలిచి హత్యలు చేసే బూర్జువా పార్టీలే నయమనిపించేలా బ్రహ్మయ్య హత్య జరిగిందన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ఎస్సీ ఎస్టీలను చంపుతున్నట్టే, ప్రజా పంధా కూడా ఎస్సీ ఎస్టీలను చంపిందన్నారు. ద్రోహి అయినందునే బ్రహ్మయ్యను చంపామని, ప్రజా పంధ చెప్పటం, న్యూ డెమోక్రసీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. సుప్రీంకోర్టు ఉరి శిక్ష వేసిన కేసుల్లో కూడా రాష్ట్రపతి క్షమాభిక్ష పెట్టారని, ఉరిశిక్షను యావజ్జీవ శిక్షగా మార్చారని, చిలకలూరిపేట బస్సు దహనం కేసును ఈ సందర్భంగా నాగేంద్ర ప్రస్తావించారు. విప్లవ పార్టీల్లో పనిచేస్తున్న దళితులకు నాదెండ్ల బ్రహ్మయ్య హత్య ఒక హెచ్చరిక అన్నారు. బ్రహ్మయ్య, ఆయన భార్య సామ్రాజ్యంలు అనేక ఉద్యమాల్లో పాల్గొని, నిర్బంధాలను ఎదుర్కొన్నారన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీలోనే వీరిద్దరూ ఫుల్ టైమర్లుగా పని చేశారన్నారు. విప్లవ రాజకీయాల్లో ఉన్న దళిత బహుజనులు మేధావులు, నాదెండ్ల బ్రహ్మయ్య హత్యపై ప్రజాపంధాను ప్రశ్నించాలన్నారు. శనివారం ఉదయం 10 గంటలకు సంస్మరణ సభ ప్రారంభమవుతుందని నాగేంద్ర తెలిపారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు కాకుమాను రవి, సాదం నరసింహారావు, ఎంవి కృష్ణారావు, తదితరులు ఉన్నారు.

## పది పరీక్షలకు సర్వం సిద్ధం

### 18వ తేదీన పరీక్షలు ప్రారంభం, ఏర్పాట్లు పూర్తి

### 170 కేంద్రాల్లో 29449 మంది పరీక్ష వ్రాసే విద్యార్థులు

### 82 సిట్టింగ్స్ స్క్వాడ్ బృందాలు

### పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ కోడూరి శివకుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు జిల్లాల్లో జిల్లా విద్యాశాఖ అధికారిని డి.సుభద్ర ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని పరీక్షల విభాగపు సహాయ కమిషనర్ కోడూరి శివకుమార్ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆయనను కలిసిన సూర్య విలేకరితో మాట్లాడుతూ పరీక్షలకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా 602 పాఠశాలల్లో 29,449 మంది విద్యార్థిని విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు రాయనున్నారన్నారు. ఈ పరీక్షలకు 170 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని బాలురు 14,800 మంది బాలికలు 14,649 మంది ఉన్నారన్నారు. మీరు కాక ఫెయిల్ అయిన విద్యార్థులు 14 79 మంది కూడా పరీక్షలు రాస్తారని తెలిపారు. ఏ కేటగిరీ కేంద్రాలు 68 బి కేటగిరి కేంద్రాల 65 సి కేటగిరీ కేంద్రాలు 37 కలవు. జిల్లాలో 38 మండలాల్లో పోలీస్ స్టేషన్లో పరీక్ష ప్రశ్నా పత్రాలు నిలువ చేయడం జరిగిందన్నారు. పరీక్షలు 18వ తేదీ నుండి మార్చి 30వ తేదీ వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12 45 వరకు జరుగుతాయన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు మాస్ కాపీయింగ్ పాల్పడకుండా ఉండేందుకు తొమ్మిది ఫ్లైయింగ్ స్క్వాడ్ లతో పాటు 25 రెవెన్యూ శాఖ ,25 విద్యాశాఖ తో పాటు, సి కేటగిరీలో23 సిట్టింగ్స్ స్క్వాడ్ బృందాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఇప్పటికే విద్యార్థుల హాల్ టికెట్లు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు డౌన్లోడ్ చేసి విద్యార్థులకు ఇవ్వడం జరిగిందన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులు మాస్ కాపీయింగ్‌కు పాల్పడకుండా ఇన్విజిలేటర్లు పూర్తి బాధ్యత వహించాలన్నారు. జిల్లాలో బెస్తవారిపేట, పెద్దార వీడు, సి ఎస్ పురం, కొమరోలు, అర్ధవీడు, రాచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించ బడ్డాయని, వీటిలో సీసీ కెమెరాలు నిఘా లో పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలకు జిల్లా పరిశీలకులుగా ప్రసన్న కుమార్ వ్యవహరిస్తారు అన్నారు. పరీక్షలకు సంబంధించి పూర్తి సమాచారం జిల్లా అధికారులు తెలియజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## 17న ఎన్డీయే కూటమి బహిరంగ సభను విజయవంతం చేయాలి

### ఒంగోలు నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు సభకు తరలిరావాలి

### బిజెపి ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ యోగయ్య యాదవ్ పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 17వ తేదీన చిలకలూరిపేటలో తలపెట్టిన ఎన్డీయే కూమిటి బహిరంగ సభను విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ ఒంగోలు అసెంబ్లీ కన్వీనర్ వై.సి యోగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం బిజెపి ఒంగోలు అసెంబ్లీ కార్యాలయంలో నేతలతో సమావేశం అయ్యారు. అనంతరం యోగయ్య యాదవ్ మాట్లాడుతూ సభకు ఒంగోలు నుండి బిజెపి కార్యకర్తలు, మోడీ అభిమానులు అత్యధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఒంగోలు బిజెపి జిల్లా ఎన్నికల కార్యాలయంల భాగ్యనగర్ 1వ లైన్ నుండి బస్‌లు బయలుదేరుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బొద్దులూరి ఆంజనేయులు, ఐ. సీతారామయ్య, పి. మోజే, కాటా రాధా కృష్ణమూర్తి, పి. తిరుమల, కొతారి సుధాకర యాదవ్, సింగోటి రాజేష్, విజయ్ మోడీ, హరికృష్ణ, ఏ. అనిల్, పెట్లూరి ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ కవి, రచయిత షేక్ మహబూబ్ జాన్‌కి కీర్తి పురస్కారం



ఒంగోలు, మేజర్‌న్యూస్: పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం హైదరాబాదు వారు ప్రతి ఏటా ఇచ్చే కీర్తి పురస్కారాలలో భాగంగా బాల సాహిత్యంలో విశేషమైన కృషి చేస్తున్న ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్‌ని 2022 కీర్తి పురస్కారానికి ఎంపిక చేసినట్లు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ బట్టు రమేష్ తెలిపారు. ఈనెల 20వ తేదీ హైదరాబాదులోని ఎన్టీఆర్ కళా ప్రాంగణం వేదికలో తనకు పురస్కారం అందించనున్నారు. కీర్తి పురస్కారంతో పాటు 5116 నగదు పారితోషికాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. మహబూబ్ జాన్‌కి పురస్కారం రావడం పట్ల ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి యత్తపు కొండారెడ్డి, సాహితీ మిత్రులు పాలూరి శివప్రసాద్, సాధీర్, సాలార్, జబ్బార్, పొత్తూరి బదరి తదితరులు అభినందనలు తెలిపారు.


**NAME CHANGE**

I, POOLA KRISHNAPPA is legally Father of Service No:15330188A Rank: L/HAV Name: PULA KIRAN KUMAR, unit: 2, ENGR REGT C/o. 56 APO, R/o: Enumulavaripalli (Vill), Mudigubba (Mandal), ANANTAPUR (dist), ANDHRA PRADESH (State). I have changed my Name & DOB from PULA KRISHNAPPA to POOLA KRISHNAPPA and DOB from 01-07-1949 to 01-01-1957 due to verification in service document of my son.

**NAME CHANGE**

I, POOLA DASALAKSHMI is legally Mother of Service No:15330188A, Rank: L/HAV, Name: PULA KIRAN KUMAR, unit: 2 ENGR REGT C/o 56 APO, R/o: Enumulavaripalli (Vill), Mudigubba (Mandal), ANANTAPUR (dist), ANDHRA PRADESH (State). I have changed my name and DOB from PULA DESHAMMA to POOLA DASALAKSHMI & DOB from 01-07-1955 to 06-03-1965 due to verification in service document of my son.

## వైసీపీ వీడి టీడీపీలో చేరికలు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం, అడవి పంచాయతీ, కప్పలవారి పాలెం, రెడ్డి సామాజిక వర్గానికి చెందిన 28 మంది వైసిపీ కార్యకర్తలు బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గవిని వెంకట నారాయణ ఆధ్వర్యంలో బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ చేతుల మీదుగా కప్పల వెంకటరెడ్డి, ఇనుకుల అంజిరెడ్డి, మున్నం రామ జోగి రెడ్డి, కప్పల పున్న రెడ్డి, కప్పల నాగరాజు రెడ్డి, పిట్టు బసివి రెడ్డి, కప్పల గోపిరెడ్డి, ఆట్ల శ్రీనివాసరెడ్డి, మారిన వెంకటేశ్వర రెడ్డి, కప్పల వెంకటేశ్వర రెడ్డి, ఇనుకుల అనంతరెడ్డి, ఇనుకుల మురళీ కృష్ణా రెడ్డి, పుట్ట పిచ్చిరెడ్డి, టంగ్ ఆంజనేయులు రెడ్డి, కప్పల చిన్న వెంకటేశ్వర రెడ్డి, పిట్టు కృష్ణారెడ్డి, ఆట్ల లక్ష్మారెడ్డి, డేగల ఏడుకొండలు రెడ్డి, దొంతిన శివారెడ్డి, మున్నం ఆంజనేయ రెడ్డి, లంక శ్రీరాములు రెడ్డి, దొంతిన శ్రీనివాస్ రెడ్డి, దోమ ఏడుకొండలు రెడ్డి, పిట్టు రెడ్డాంకా రెడ్డి, మున్నం గోపిరెడ్డి, ఐ నాగరాజు రెడ్డి, తుమ్మ గోపిరెడ్డి, కుమ్మరి కేశవుల రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు ముక్కాముల సాంబశివరావు, కావూరి శ్రీనివాస్ రెడ్డి,చెన్నుపాటి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## దాసరిపాలెం పాఠశాల వార్షికోత్సవం



నగరం, మేజర్‌న్యూస్: శ్రద్ధతో చదివిన విద్యార్థులు విజయం సాధిస్తారని మండల విద్యాశాఖాధికారులు కె. హరి బాబు, జి. వీరాంజనేయులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దాసరిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి. కృష్ణయ్య వార్షిక నివేదిక సమర్పించగా, వివిధ రంగాల్లో ప్రతిభ కనబర్చిన, నూరు శాతం హాజరైన విద్యార్థులను బహుమతులతో సత్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కాంప్లెక్స్ చైర్మన్ జి. గౌరమ్మ, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు కొలసాని కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు తార తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు మండల తోకలవాని పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని తురకపాలెం గ్రామాల్లో ఇంటింటికి డస్ట్ బిన్ లు పంపిణీ చేయడంజరిగినది ఈ సందర్భంగా సర్పంచ్ టి కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇంటి చుట్టుపక్కల పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడే ఆరోగ్యాలు బాగుంటాయని అన్నారు, ప్రజలు ఇంటితో పాటు చుట్టుపక్కల కూడా శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే తడి చెత్త, పొడి చెత్త వేరువేరుగా రెండు డబ్బాల్లో వేసి మీ ఇంటిని, మీ ఇంటి తో పాటు గ్రామాన్ని శుభ్రంగా ఉంచినప్పుడే పంచాయతీ మొత్తం శుభ్రంగా ఉంటుందని అన్నారు, ఇప్పటికే పంచాయతీ వర్కర్లు కు ప్రజలు సహకరిస్తున్నారని, భవిష్యత్తులో మండలంలోని మంచి పంచాయతీగా ఉండుట కోసం ప్రజలు సహకరించాలని కోరారు, అలాగే ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ గుమస్తా వి కోటేశ్వరావు ,వర్కర్స్ వి రమేష్, జంగం సంసోను పాల్గొన్నారు.

# పాలకుల నిర్లక్ష్యానికి పట్టణ ప్రజలు దోమలతో పోరాటం



రేపల్లె, మేజర్‌న్యూస్: పాలకులు అధికారుల నిర్లక్ష్యానికి పట్టణంలో దోమలు విపరీతంగా పెరిగి పట్టణ ప్రజలు రోగాల బారిన పడుతున్నారని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ఆవేదన వ్యక్తంచేశారు. శుక్రవారం పట్టణంలో నెలకొన్న పారిశుధ్య సమస్యల పై జనసేన, టిడిపి, బిజెపి పార్టీల ఆధ్వర్యంలో 28 వార్డుల్లో పర్యటించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్యం పడకేసిందని ప్రధాన రహదారితో పాటు, కళాశాలు, విద్యాసంస్థలకు వెళ్ళు రహదారుల వెంట కుళ్ళిపోయిన, కంపు కొడుతున్న చెత్తకుండీలు స్వాగతం పలుకుతున్నాయని ఆరోపించారు. పట్టణంలోని ప్రధాన రహదారుల వెంట ఉన్న కుండీలు చెత్తతో నిండిపోయి రోడ్లపై సగభాగానికి పైగా పేరుకుపోయి డంపియార్డులను తలపిస్తున్నాయని అన్నారు. అధికార పార్టీ పురపాలకులు పారిశుద్యాన్ని గాలికి వదిలేసారని విమర్శించారు. పట్టణంలోని 28 వార్డుల్లో ఎక్కడ చూసినా పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందన్నారు. పారిశుద్ధ్య దుర్గంధంతో పాటు ఈగల మాదిరిగా దోమలు ఇంటా, బయటా ఎక్కడ నిలబడినా గుంపులు గుంపులుగా స్వైర విహారం చేస్తున్నాయని అన్నారు. గతంలోఎన్నడూ లేని విధంగా పురపాలకసం ఘంలో దోమలు బెంబేలెత్తిస్తున్నా పాలకులు దోమల నియంత్రణకు ఎటువంటి చర్యలు చేపట్టక పోవటం సిగ్గుచేటు అన్నారు. సిద్ధం సభల పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న పాలకులు పట్టణాభివృద్ధి, ప్రజారోగ్యం కొరకు ఏ మాత్రం శ్రద్ధ కనపర్చక పోవటం విచారకరమన్నారు. గతంలో పారిశుద్య కార్మికులు ప్రతి రోజు డ్రైనేజీలలో పేరుకు పోయిన మురుగును తొలగించేవారని ప్రస్తుత పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తు డ్రైనేజీలలో మురుగు పేరుకు పోయిందన్నారు. గతంలో దోమల వ్యాప్తిని అరికట్టేం దుకు ప్రతి వార్డులో వారానికి రెండు పర్యాయములు ఫాగింగ్ చేసేవారని, ప్రస్తుత పాల కులు వచ్చినప్పటి నుండి ఫాగింగ్ అనేది లేకపోవ టంతో దోమలు ఈగల్లా మారి ప్రజలపై దండయాత్ర చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి పార్టీల నాయకులు మెండు సుబ్బారావు, గరికపాటి గిరిధర్, దేవగిరి శంకర్, మలిశెట్టి సాయి సురేష్ కే వంశీకృష్ణ తోట లంకేష్ ఉపేంద్ర రేపల్లె ఉషాద్రి, సాయి, మహేష్, రవి కందుల నాంచారయ్య పాల్గొన్నారు.

# న్యాయస్థానం తీర్పుజగన్ ప్రభుత్వానికి సిగ్గుచేటు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల ను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పు ఇవ్వడం జగన్ ప్రభుత్వానికి,ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ కు సిగ్గుచేటని,సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వేల్పూరి శ్రీనివాసరావు ఆరోపించారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న సర్వీస్ కమిషన్ చైర్మన్, కార్యదర్శి,సభ్యుల ను వెంటనే అరెస్ట్ చేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.ఒకే ప్రశ్న పత్రాన్ని రెండుసార్లు మూల్యాంకనము యెందుకు చేశారని,ప్రభుత్వ పెద్దల పాత్రను బట్టబయలు చేయడం కోసం సిబిఐ విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ ను వైయస్ జగన్ సర్వీస్ కమిషన్ గా మార్చి,ఎంతో నైపుణ్యం కలిగిన వారికి అన్యాయం చేశారని కాపు ఉద్యమ నేత ఆరోపించారు. పారదర్శకత లేకుండా, ఇష్టారాజ్యంగా నియామకాలు చేయడం వల్ల ఎంపికైన 326 మందిలో,202 మందిని అనర్హులుగా ప్రకటించారని,62 శాతం మంది అభ్యర్థులు మారిపోవడం ప్రపంచ వింత అని శ్రీనివాసరావు పేర్కొన్నారు.నిరుద్యోగులకు న్యాయం కోసం సౌత్ ఇండియా కాపు అసోసియేషన్ సారధ్యంలో పోరాటం చేస్తామని ఈ సందర్భంగా ఆయన చెప్పారు.

# అద్దేపల్లిలో జగనన్న సురక్ష కార్యక్రమం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లి నందలి సచివాలయం 2 పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం గ్రామ సర్పంచ్ దారా రవికిరణమయి చన్నయ్య అధ్యక్షతన శుక్రవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎం పీ పీ.దావూరి వెంకటలలితమల్లేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ద్వారా నెరవేరాయని,గ్రామ పరిపాలన సచివాలయాల ద్వారా జరుగుతున్నదని,ఇంటి వద్దకే వైద్య సిబ్బంది ద్వారా ఆరోగ్య సంరక్షణ, గ్రామ, గ్రామాన జరుగుచున్నవన్నారు.ఇంటి వద్దకే పెన్షన్లు వాలం టీర్ల ద్వారా,ఇంటి వద్దకు రైస్ వాహనం ద్వారా లబ్ధి పొందుతున్నారని ఆమె తెలిపారు. అధ్యక్షత వహించిన సర్పంచ్ రవికిరణ్మయి మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో,ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జనరంజక పాలనను అందిస్తు న్నారని, జనవాహిని కి ఇబ్బంది లేకుండా పలు సంక్షేమ పథకాలు సృష్టించి,పేద బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవడంలో దేశంలోనే ప్రథమంగా నిలిచారన్నారు.సురక్ష ద్వారా అనేక మంది గ్రామీణ పేద ప్రజలకు ఉచిత సేవలు అందించడం ఆయన మంచితనానికి నిదర్శనం అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ, ఎంపీడీవో జేబీవీ. మల్లికార్జున రావు,గ్రామ ఉపసర్పంచ్ బూర్లె రామప్రసాదు,గ్రామ సెక్రటరీ కోట శ్రీనివాస రావు, కుందేటి రమేష్,పిహెచ్ సి వైద్యులు,వార్డు సభ్యులు, ఏఎన్ ఎంలు,ఆశావర్కర్లు, కార్యకర్తలు,స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేని మనీ ట్రాన్స్‌ఫర్ పథకం



నగరం, మేజర్‌న్యూస్: గ్రామీణ ప్రాంతాల అభ్యున్నతికి, గ్రామ స్వరాజ్య స్థాపనకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సచివాలయాలు, హెల్త్ క్లినిక్‌లు, ఆర్‌బీకే భవనాలు కట్టించి అభివృద్ధి చేస్తున్నారని, దేశంలో ఎక్కడా లేని మనీ ట్రాన్స్‌ఫర్ పథకంతో మహిళలు పూర్తి స్థాయిలో లబ్దిపొందారని రేపల్లె నియోజక వర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త డాక్టర్ ఈవూరు గణేష్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పూడివాడలో ఇంటింటా నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల సమన్వయంతో ఈ ఎన్నికల్లో పోటీకి తలపడుతున్నాయని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మూడోకన్ను తెరిస్తే ఆ పార్టీలన్నీ మసైపోతాయని హెచ్చరించారు. మగవారితో సమానంగా మహిళలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు సిఎం కృషి చేస్తున్నారన్నారు. గ్రామంలోని ప్రతి గడపకు తిరిగి వైకాపా చేసిన సంక్షేమం, అభివృద్ధిని గూర్చి డాక్టర్ గణేష్ వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాగోలు సుజాత, పూడివాడ పిఏసీఎస్ చైర్‌పర్సన్ పద్యాల బుల్లియ్య, వైకాపా నాయకులు పాగోలు వెంకటేశ్వరరావు, ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో వైకాపా గెలుపుకు కృషి చేస్తా



నగరం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు తనవంతు కృషి చేస్తానని ముస్లిం మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ అలీబుడా అన్నారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో రాబోయే ఎన్నికల్లో వైకాపా తిరిగి అధికారంలోకి వస్తుందని ఆయన జోస్యం చెప్పా రు. త్వరలో జిల్లా వ్యాప్తంగా వున్న వేమూరు, బాపట్ల, రేపల్లె, పర్చూరు. అద్దంకి, చీరాల, సంతనూతలపాడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో తాను పర్యటించి ప్రతి సెగ్మెంట్లో వైకాపాకు మెజారిటీ ఓట్లు తెచ్చేందుకు కార్యాచరణ రూపొందించినట్లు చెప్పారు. నియోజక వర్గాల్లోని ముస్లిం నాయకులు, కార్యకర్తలతో మంతనాలు జరిపినట్లు చెప్పారు.

## 104 వైద్య శిబిరం



కొల్లూరు,మేజర్‌న్యూస్: కొల్లూరు మండల పి.హెచ్.సి ల పరిధిలోని నిర్వహిస్తున్న 104 సేవలు సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కావ్య తేజ, డాక్టర్ సంధ్య తెలిపారు శుక్రవారం పెదలంక లో104 వైద్య శిబిరం నిర్వహించారు ఈ శిబిరంలో బీపీ , షుగర్, గర్భిణీ స్త్రీలకు హెచ్ బి,ఆర్ బి ఎస్,బిపి,ఈసీజీ, పలు పరీక్షలు నిర్వహించారు ఇతర వ్యాధులకు సంబంధించి 81 మందికి ఉచిత సేవలు అందించారు. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ లో బాగంగా వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ కిట్ ని గర్భవతులకు అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుజాత ,ఆశా వర్కర్లు ధనలక్ష్మి, నాగలక్ష్మి అంగడ్వాని సిబ్బంది రాజ్యలక్ష్మి .104 సిబ్బంది కుటుంబ రెడ్డి, రవి వరప్రసాద్ పాల్గొన్నారు.శనివారం అనంతవరం లో 104 వైద్య శిబిరం జరుగుతుందని తెలిపారు.

## ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన వైస్ సర్పంచ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో అర్ధవీడు మండలం, కాకర్ల గ్రామానికి చెందిన వైసీపీ వైస్ సర్పంచ్ కాకర్ల రాజశేఖర్, 5వ వార్డు మెంబర్ కొండా రామలింగారెడ్డి, ఎడమకంటి సుబ్బారావులతో సహా అధికార పార్టీకి గుడ్ బై చెప్పి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో తెలుగుదేశం గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోటపాటి వెంకటేశ్వర రెడ్డి, ఏరువ సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి, పి.దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన అనగాని



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని కనగాల గ్రామానికి గ్రామానికి చెందిన షేక్ షాబుద్దీన్ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. మట్టి ఖర్చుల నిమిత్తం రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆయన సొంత నిధుల నుండి పదివేల రూపాయలు టిడిపి నాయకులు పంపగా వారు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులు పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించి టిడిపి మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోడపాటి శ్రీనివాసరావు, బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజర్ సెక్రెటరీ తాత ఏడుకొండలు, రేపల్లె పొలిటికల్ మేనేజర్ పూషడపు కుమార్ స్వామి, కేసన రామకృష్ణ గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ ఉయ్యూరు శివకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆల రామకృష్ణ యాదవ్, షేక్ కరిమెల, షేక్ రాము, పంచుమర్తి వీర రాఘవయ్య, పటాన్ కాలుష్య, ఆసిఫ్ ఆలీ, చిన్ని ప్రసాద, ఎస్.కె నన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని వైకెపి ఎపిఎం రమేష్ బాబు అన్నారు. మండలంలోని వేములకోట పంచాయతీ పరిధిలోని జేఆర్ కాలనీలో ఓటు హక్కుపై గ్రామంలోని మహిళలకు అవగాహన, ర్యాలీ కార్యక్రమం శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆ ప్రాంతంలో మహిళలతో ఓటర్ ప్రతిజ్ఞ చేయి ంచారు. కార్యక్రమంలో సిసి మనో కుమారి, వివోఏ రత్న కుమారి, స్వయం సహాయక సంఘ మహిళ లు పాల్గొన్నా రు.

## 17న బహిరంగ సభను విజయవంతం చేయాలి: బిఎన్ విజయ్ కుమార్

ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో జరిగిన మండల పార్టీ అధ్యక్షులతో మండల నాయకులతో బి.ఎన్.విజయ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఇంచార్జి మాట్లాడుతూ ఈనెల 17వ తేదీ చిలకలూరిపేట మండలం బొప్పూడిలో జరిగే టీడీపీ జనసేన బీజేపీ భారీ బహిరంగ సభ కార్యక్రమంను జయప్రదం చేయాలనీ అని సంతనూతలపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి బి.ఎన్.విజయ్ కుమార్ నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో నియోజకవర్గ పరిశీలకులు చౌట శ్రీనివాసరావు, పోగ్రామ్ పరిశీలకులు అంబికా లక్ష్మినారాయణ, రాష్ట్ర టీడీపీ సెక్రటరీ ఆడక స్వాములు, బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి, మండల అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, మండవ జయంత్ బాబు, తేళ్ళ మనోజ్ కుమార్, కాకర్ల లక్ష్మి వరప్రసాద్, వేల్పుల శ్రీనివాసరావు, అవనిగడ్డ శేసయ్య, శ్రీనివాసరావు, గోపి పాల్గొన్నారు.

## కేశఖండనలో ముత్తుముల



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని రామాపురం గ్రామంలో వైస్ సర్పంచ్ మధిరే ఈశ్వర్ రెడ్డి, నాగేశ్వర రెడ్డి కుమారుడు, కుమార్తెల కేశఖండన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గిద్దలూరు టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొని చిన్నారులను ఆశీర్వందించారు.

# వైయస్సార్ చేయూత చెక్కులు పంపిణీ

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన వైయస్సార్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ మాత్యులు డాక్టర్ మేరుగు. నాగార్జున ముఖ్యఅతిథిగా పాల్గొని వైయస్సార్ చేయూత పథకం కింద మండల పరిధిలో 2,370 మందికి రూ 4 కోట్ల 44 లక్షల 37 వేల 500 చెక్కుల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మహిళలకు వైయస్సార్ చేయూత పథకం కింద రూ.18,750 ప్రతి మహిళకు 4 విడతలలో 75 వేలు ఇవ్వటం జరిగిందన్నారు. అనంతరం జగనన్న ఇంటి పట్టాలను లబ్ధిదారులకు అందజేశారు. ముందుగా మండల కేంద్రంలో నిర్మించిన మహిళా సాధికారిక భవనం, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం భవ నం, వ్యవసాయ శాఖ సిండికేట్ రైతు సేవ సహకార సంఘం కార్యాలయం, వ్యవసాయ శాఖ కార్యాల యం, విద్యుత్ శాఖ కార్యాలయాలు మంత్రి నాగర్జున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బి.విజయ, జడ్పిటిసి యు.రమణమ్మ, మండల వైసీపీ కన్వీనర్ దుంపా



చెంచిరెడ్డి, సొసైటీ చైర్మన్ దుంపా యలా మందారెడ్డి, గ్రామ సర్పంచ్ దర్శి నాగమణి, వైసీపీ నాయకులు, అభిమానులు, ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై కృషి సఖి శిక్షణ



మార్టూరు, మేజర్‌న్యూస్: మండల సమైక్య కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, రైతు సాధికార సంస్థ సంయుక్తంగా కృషి సఖిలకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. 5 రోజుల శిక్షణ ముగింపు సభలో ఏపిఎం చిన్నయ్య మాట్లాడుతూ వరకు 5 రోజులపాటు 13 మండలాలకు చెందిన 39 మంది కృషి సఖిలకు రైతు సాధికార సంస్థ సహకారంతో ప్రకృతి వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం చేపట్టారు. దీనిలో భాగంగానే కృషి సఖిలు ప్రకృతి వ్యవసాయం చేస్తూ, రైతులందరినీ ప్రకృతి వ్యవసాయంలోకి తీసుకు రావాలని కోరారు. ప్రకృతి వ్యవసాయంను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి సీఎన్ఎఫ్ అడిషనల్ డిపిఎం మోహన్, ఏపిఎం రాజారత్నం, మోడల్ మండలం టీమ్ లీడర్ రాజశేఖర్, ఎన్ఎఫ్ఎ లక్ష్మి ప్రసన్న, మాస్టర్ ట్రైనర్స్ వెంకటేశ్వర్లు, అశోక్ కుమార్, అప్పారావు, భారతి, ప్రకాష్ కుమార్, 13 మండలాలకు చెందిన 39 మంది కృషి సఖిలు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలో చేరికలు



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: నియోజకవర్గ పరిధిలోని పెరవలి పాలెం,వరాహపురం గ్రామాల నుండి వైసిపి నేతలు శుక్రవారం మాజీ మంత్రి నక్కా ఆనందబాబు ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు.వేమూరు మాజీ ఎంపీపీ చవ్వాకుల రాఘవరావుతో పాటు15 కుటుంబాల వారు, ఉమ్మడి జిల్లా వైసీపీ సంయుక్త కార్యదర్శి యల్లమాటి సుధాకర్, ఆధ్వర్యంలో ఎల్లమాటి బసవయ్య తదితర నేతలు టిడిపిలో చేరారు.వారికి ఆనందబాబు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోనికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆనంద బాబు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తిగా నష్టపోయిందని, ముఖ్యంగా యువత భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా ఉండటంతో రాష్ట్ర పునర్నిర్మానం చంద్రబాబుతోనే సాధ్యమవుతుందని దృక్పథంతో వైసీపీని వీడి టిడిపిలో చేరార న్నారు.పార్టీలో చేరిన వారి గౌరవాన్ని ఇనుమడింపజేసి, సహకారం అందిస్తామని తెలియజేశారు.అందరూ కలిసి సమన్వయంతో రానున్న ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని ఆనందబాబు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు,మండల పార్టీ అధ్యక్షుడు దండే సుబ్బారావు,గొట్టిపాటి భానుగంగాధర్, వేమూరి మురళీకృష్ణ,మూల్పూరు మాణిక్యరావు,షేక్ అనీఫ్, బసవయ్య తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు వ్యవసాయ యంత్రాలపై అవగాహన సదస్సు



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని కావూరు పంచాయతీలో ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల వారు ఏర్పాటు చేసిన జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం కావూరు, ఆరుంబాక గ్రామాలలో ఈనెల 9న ప్రారంభించి అనేక సేవా కార్యక్రమాలు గ్రామాలలో చేసి శుక్రవారంతో ముగించారు. ఈ ముగింపు సభలో వ్యవసాయనికి ఉపయోగపడే యంత్రాలను ప్రదర్శించారు. గ్రామాల్లోని రైతులు ప్రజలు పాల్గొని యంత్రాల వ్యవసాయానికి ఎలా ఉపయోగపడతాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ .డి.డి. స్మిత్, ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల అసోసియేటెడ్, ఆరంబాక సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు, కావూరు సర్పంచ్ శ్రీమతి చెల్లి జ్యోతి,సుక్కవాసి వాసు, కావూరు, తుమ్మల గోపీచంద్ , కావూరు ఎన్టీఆర్ వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డాక్టర్.కే కృపావతి ,డాక్టర్.జి వీరప్రసాద్, కళాశాల అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధి వాలేంటర్లు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా వాలేంటర్లు పనిచేస్తున్నారని గ్రామ సర్పంచ్ నక్కా లలిత కుమారి అన్నారు.కర్లపాలెం వాసవి ఆర్య వైశ్య కల్యాణ మండపంలో శాసనస భ్యులు కోన రఘుపతి ఆదేశాలతో వాలే ంటర్లు కు సన్మాన కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా లలితకుమారి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వాలేంటర్లును నియమించి వారి గృహాల చెంతనే సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వారికే దక్కిందన్నారు. అనంతరం వాలేంటర్లు కు శాలువాతో ఘనంగా సన్మానించారు.

## డీలర్ భర్త భౌతికకాయానికి నివాళులర్పించిన నామన



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం దమ్మన్నవారిపాలెం గ్రామ రేషన్ డీలర్ రమాదేవి భర్త భాస్కరరావు భౌతికకాయాన్ని సందర్శించి బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ కర్త నామన శిమన్నారాయన నివాళులర్పించారు.వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో జనసేన పార్టీ నాయకులు మడసాని బాలాజీ ,డీలర్ కాగిత స్టాలిన్ పాల్గొన్నారు.

# నిరంకుశ పాలన అంతం చేయడమే కూటమి లక్ష్యం



రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఉన్న అరాచక, అవినీతి పాలనను అంతమందించడానికి తెలుగుదేశం బిజెపి జనసేన కలిసి పనిచేస్తున్నాయని టిడిపి రాష్ట్ర కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు(జి.ఎస్)అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీకి తగిన గుణపాఠం చెప్పి చరమగీతం పాడాలన్నారు. ఏపీపీఎస్సీ ద్వారా నిర్వహించిన పరీక్షల్లో డబ్బులు తీసుకుని ఉద్యోగాలు ఇచ్చారని తద్వారా మెరిట్ కలిగిన విద్యార్థులు నష్టపోయారని ఆరోపించారు. ఎలాంటి దుర్మార్గపు పాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రిని ఇంటికి పంపేందుకు ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు తన వద్ద ఉన్న రెడ్డి నాయకులకు మాత్రమే న్యాయం జరుగుతుందని రాష్ట్ర ప్రజలకు అన్యాయమే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు మోసపు వాగ్దానాలతో ప్రజలను మోసం చేసేందుకు జగన్ రెడ్డి బయలుదేరుతున్నారని జగన్ రెడ్డి వాగ్దానాలను ప్రజలు నమ్మరాదని కోరారు ఎన్నికల కు ముందు మద్యపాన నిషేధం చేస్తానని హామీ ఇచ్చి హామీని విస్మరించి తద్వారా వస్తున్న ఆదాయాన్ని తాడేపల్లి ఖజానా నింపుకుంటున్నారని జి ఎస్ ఆరోపించారు.ఈ నెల 17 ఆదివారం చిలకలూరి పేటలో నిర్వహించబోయే ప్రజా గళం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ, టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్, పాల్గొంటారని తెలిపారు. స్వప్రయోజనాల కోసం కాకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం బిజేపితో పొత్తు పెట్టుకుని కూటమిగా ఏర్పడి సైకో పాలనపై యుద్ధం చేస్తున్నారని వివరించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బిజేపి పార్టీలు బలపర్చిన అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను, కూటమి సైనికులు నిరంతరం ప్రజల్లోకి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాత ఏడుకొండలు, జనసేన నాయకులు మత్తి భాస్కర రావు,రేపల్లె జానకి రామయ్య, బిజెపి నాయకులు సాంబశివరావు, టిడిపి నాయకులు జీవి నాగేశ్వరావు, సుబ్రహ్మణ్యం, కొక్కిలి గడ్డ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## మీ రక్షణకు నాది గ్యారెంటీ

**- ఇంటూరి నాగేశ్వరరావు**



కందుకూరు, మేజర్‌న్యూస్: మీ రక్షణకు నాది గ్యారెంటీ.. కందుకూరులో శాంతి భద్రతకు విఘాతం కలిగిస్తే ఎవరిని ఉపేక్షించను.. కొత్తగా వచ్చిన వ్యక్తులు తప్పుడు ప్రచారాలు మానుకుంటే మంచిది.. సోదరుడు రాజేష్‌తో కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటాం..దివి శివరాం,పోతుల రామారావు,పార్టీ సీనియర్ల సూచనలతో ముందుకు వెళుతామని తెలుగుదేశం పార్టీ కందుకూరు ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు.

శుక్రవారం టిడిపి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో తెలుగుదేశం - బిజెపి - జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా ప్రకటించినందుకు నారా చంద్రబాబునాయుడు, నారా లోకేష్, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చంనాయుడు కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో కందుకూరు ఎమ్మెల్యేగా గెలుపొంది పార్టీకి గిఫ్ట్ గా అందిస్తాను. వైసిపి పరిపాలనతో ప్రజలు ఇప్పటికే విసుగు చెందారు. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కేవలం చంద్రబాబు నాయుడు వల్ల మాత్రమే సాధ్యమని నమ్మి ఈసారి టిడిపికి పట్టం కట్టాలని నిర్ణయించుకున్నారు అని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి దారుణంగా ఓడిపోబోతున్నాడు. కందుకూరులో పాతికేళ్ల తర్వాత భారీ విజయం సాధించబోతున్నాం అని ఆశాభావం వ్యక్తంచేశారు. కందుకూరు నియోజకవర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే నా మొదటి లక్ష్యం అనినాగేశ్వరరావు అన్నారు. రాళ్లపాడు రిజర్వాయర్ రైతులకు సాగునీరు సకాలంలో అందించడం, రామాయపట్నం పోర్టు నిర్వాసితులకు న్యాయం చేయడంపై ప్రత్యేకంగా దృష్టి పెడతాను అని తెలిపారు. కందుకూరును రోల్ మోడల్ గా తీర్చిదిద్దేలా, ప్రజలందరూ మెచ్చేలా పరిపాలన చేస్తానని అన్నారు.

కందుకూరుకు కొత్తగా వచ్చిన ఒక వ్యక్తి శాంతిభద్రతల గురించి ఏవేవో మాట్లాడుతున్నారు. అలాంటి తప్పుడు ప్రచారాలు మానుకుంటే మంచిది. కందుకూరులో శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బంది రానివ్వను. కందుకూరు ప్రజల రక్షణకు తాను గ్యారెంటీ అని పేర్కొన్నారు.

**సోదరుడు రాజేష్‌తో కలసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటాం....**

తనకు ఇన్చార్జ్ పదవి రావడంలో, తాజాగా అభ్యర్థి ప్రకటన విషయంలోనూ సహాయ సహకారాలు అందించిన డాక్టర్ దివి శివరాంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గతంలో శాసనసభ్యులుగా పనిచేసిన శివరాం, పోతుల రామారావు, ఇతర సీనియర్ నాయకుల సలహాలతో ముందుకు వెళతామని టికెట్ కోసం పోటీపడ్డ నా సోదరుడు ఇంటూరి రాజేష్ తో కూడా మాట్లాడతాను. రాజేష్ కూడా పార్టీ కోసమే కష్టపడుతున్నాడు. ఇద్దరం కలిసి త్వరలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటాం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకురాలు కే.కుసుమకుమారి గారు, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం తదితర నాయకులు పాల్గొన్నారు.

## నాగేశ్వరరావును కలిసిన ఆత్మకూరు సర్పంచ్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఆత్మకూరు గ్రామ సర్పంచ్ నాలం గోవిందమ్మ నారాయణ కందుకూరు నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే



అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావును కందుకూరులోని పార్టీ కార్యాలయం లో శుక్రవారం ఆమె మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీ గెలుపు కోసం భాగస్వాములు అవుతామని ప్రతి కార్యక్రమంలోనూ మీ అడుగు జాడల్లో నడుస్తూ మిమ్మల్ని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించుకునేంత వరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాలం నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## 17న జరగబోయే ప్రజాగళం సభను విజయవంతం చేయాలి

**- ఇంటూరి నాగేశ్వరరావు**

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం జరిగింది. గ్రామ, వార్డు పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ మరియు యూనిట్ ఇన్చార్జిలు, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇంచార్జ్ గా బాధ్యతలు తీసుకున్న తరువాత రెండేళ్లలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. చంద్రబాబు నాయుడు ,లోకేష్,భువనేశ్వరి పర్యటనలు, ఇంకా అనేక కార్యక్రమాలు విజయవంతం



కావడంలో మీ కృషి చాలా ఉంది అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా నాకు అవకాశం రావడానికి మీ అందరి సహకారమే కారణం అన్నారు. ఇకనుంచి మనం యుద్ధం మొదలుపెట్టాలి. రాక్షసుడిలా మారిన జగన్మోహన్ రెడ్డిని, ఆ దుర్మార్గపు పార్టీ పైనా నిత్యం పోరాడాలి. ఐదేళ్లలో మన పార్టీ వాళ్ళని ఎన్నో ఇబ్బందులు పెట్టారు. అక్రమంగా కేసులు బనాయించారు. గవర్నమెంట్ ఆఫీసుల్లో ఒక్క పని కూడా మనకు చేయనివ్వలేదు. అవన్నీ గుర్తుపెట్టుకుంటున్నాం. రాబోయే మన ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అందరికీ న్యాయం చేసే బాధ్యత నేను తీసుకుంటా. ఎన్నికలు దగ్గరకు వచ్చాయి. ఇకనుంచి ప్రతి కార్యకర్త ప్రతిరోజూ పార్టీకి కొంత సమయం కేటాయించి ప్రజల మధ్యకు వెళ్లి భవిష్యత్తుకు గ్యారంటీ పథకాల గురించి వివరించాలి. ఓటరు జాబితాల విషయంలో మరింత జాగ్రత్తగా ఉండండి. నాయకులు, కార్యకర్తలు అందరూ సమానమే. కష్టపడ్డ వాళ్ళందరికీ ప్రాధాన్యత ఇచ్చే బాధ్యత నాది అన్నారు. చంద్రబాబు చెప్పినట్టు ఒకచోట చెత్త మరోచోట ఎప్పటికీ బంగారం కాదు. కులాల వారిగా రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రజలు అలాంటి ప్రయత్నాలను హర్షించరని గుర్తుపెట్టుకోండి. 30 సంవత్సరాల క్రితమే కందుకూరులో బీసీ అభ్యర్థిని నిలబెట్టి సామాజిక న్యాయం చేసి చూపించిన ఘనత తెలుగుదేశం పార్టీది. 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు, తిరుపతి పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి గారు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షుడు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య, రాష్ట్ర ముస్లిం మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, ఉలవపాడు ఎంపీటీసీ దార్ల యలమందమ్మఆత్మకూరు సర్పంచ్ నాళం గోవిందమ్మ, కందుకూరు పట్టణ తెలుగు యువత అధ్యక్షుడు సవిడిబోయిన వెంకటకృష్ణ, ఇతర నాయకులు హాజరయ్యారు.

## రాష్ట్ర భవిష్యత్తుకోసం టీడీపీ గెలుపుకు బీసీలు కృతనిశ్చయంతో ఉన్నారు

**- డాక్టర్ నూకసాని**

(సూర్యప్రతినిధి,ఒంగోలు)



రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం తెలుగుదేశం పార్టీని అన్ని నియోజకవర్గాలలో గెలిపించడంలో బీసీలు కృతనిశ్చయంగా ఉన్నారని బీసీలకు టిడిపి అన్ని వేలల అండగా ఉంటుందని తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ పేర్కొన్నారు. ప్రజా క్షేత్రంలో ప్రజలను గెలిపించి అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు టిడిపి, జనసేన, బిజెపి కూటమితో ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు. అన్ని ప్రాంతాల్లో టిడిపి అభ్యర్థుల గెలుపుకోసం బీసీలు కృషి చేస్తున్నారని తెలిపారు. రెండవ జాబితాలో టిడిపి అభ్యర్థులుగా ప్రకటించిన ఇంటూరి నాగేశ్వరరావు, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి లను బీసీల అండగా భారీ మెజార్టీతో గెలుపొందుతారని అ విధంగాబీసీలు చైతన్యవంతంగా నిర్ణయం తీసుకుంటారని నూకసాని తెలిపారు.

## 17న బొప్పిడిలో ప్రజాగళం బహిరంగ సభ



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలంలోని బొప్పిడి వద్ద ఈ నెల 17న ప్రజా గళం భారీ బహిరంగ సభ జరగనుంది. అందులో ప్రధాని నరేంద్ర మోదీ, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారు. అందులో భాగంగా మండలం లోని పోలవరం క్రాస్ రోడ్డు వద్ద సభకు వెళ్లే కార్యకర్తలు, నాయకులకు దర్శి టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవికుమార్ భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. ఆ స్థలాన్ని రవికుమార్ పరిశీలించారు. ఇరవై ఎకరాలలో స్థలంలో 30వేల మందికి భోజన ఏర్పాట్లు చేస్తున్నారు. నియోజకవర్గం తోపాటు బయట నియోజకవర్గంలోని వారికి కూడా భోజనం ఏర్పాట్లు చేస్తున్నారు. వాహనాలు పార్కింగ్, స్టాల్స్ ఏర్పాటు చేసే ప్రదేశాలను రవికుమార్ పరిశీలించారు. మండల పార్టీ మాజీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాసరావు ఏర్పాట్లును పర్యవేక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు, దొనకొండ, కురిచేడు మండల పార్టీ అధ్యక్షులు చిట్టె వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, ఓబుల్ రెడ్డి, శివ కోటేశ్వరరావు, జిల్లా తెలుగు యువత నాయకులు మానం రమేష్ బాబు, మాజీ యంపిపి మండలపు వెంకటరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సోమేపల్లి శ్రీనివాస రావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.





## ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన 25 చెంచు కుటుంబాలు

గిద్దలూరు, పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇన్చార్జ్, ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో అర్ధవీడు గ్రామ పంచాయతీలోని 25 చెంచు కుటుంబాలు, మండల బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి లాకా రమణా యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి గారు టిడిపి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీలో చేరిన నాగుల కొండమ్మ, నాగుల రాజు, దాసరి పెద్దక్క, ఉడుముల కొండయ్య, దాసరి గంగయ్య, గుర్రమ్మ, దాసరి లక్ష్మయ్య, వెంకటేశ్వర్లు, దాసరి కొండయ్య, నాగుల వీరయ్య, గురువయ్య, దాసరి మూగయ్య, దాసరి నాగమ్మ, నాగుల చిన్న రాజులు, నాగుల బయమ్మ, పెద్దయ్య, లక్ష్మీ దాసరి సుశీల, మల్లేశ్వరి, రామక్క, అంకమ్మ, నాగన్న, పెద్దరాజులు, అంకమ్మ, అంజమ్మ, నాగమ్మ, నడిపిరాజులు, గురమ్మ, మండల టీడీపీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, మండల పరిశీలకులు అంబవరం శ్రీనివాసరెడ్డి, కొనంగి శ్రీనివాసులు, షేక్ బాషా, షేక్ అబ్దుల్లా, లాక కొండయ్య, ఆంజనేయులు, చిన్న కొండయ్య, దాసరి గాబ్రియేలు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన సేవలు పొందడం వినియోగదారుని హక్కు

## ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంలో జేసీ




ఒంగోలు,మేజర్‌న్యూస్: నాణ్యమైన సేవలు పొందే హక్కు వినియోగదారులకు ఉంటుందని జిల్లా సంయుక్త కలెక్టర్ గోపాలకృష్ణ రొనంకి తెలియజేశారు. ప్రపంచ వినియోగదరుల హక్కుల దినోత్సవ వేడుకలను ప్రకాశం భవనంలోని స్పందన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయం భాస్కర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ రొనంకి, జిల్లా కన్స్యూమర్ కమిషన్ సభ్యురాలు సమీరా మాట్లాడారు. నాణ్యమైన సేవలు వినియోగదారుల హక్కు అని తెలియచేశారు. కేవలం వివిధ మాధ్యమాల్లో వచ్చే వాణిజ్య ప్రకటనల ఆధారంగా వస్తువులను కొనుగోలు చేయకూడదన్నారు. విలువైన వస్తువులు కొనేటప్పుడు నలుగురు ని సంప్రదిస్తే మంచిది. కరోనా తర్వాత ఆన్లైన్ ద్వారా చేసే వ్యాపార లావాదేవీలు పెరిగాయి. ఫలితంగా కొత్త రకం మోసాలకు సైబర్ నేరగాళ్లు తెర దీస్తున్నారు. దీని వల్ల సాంకేతిక పరిజ్ఞానం పై అంతగా అవగాహన లేని వినియోగదారులు ఎక్కువగా నష్టపోతున్నారు. ఒక దేశం ఆర్థిక వ్యవస్థలో వినియోగదారులు కీలక పాత్ర వహిస్తారు. వస్తువుల లేదా ఉత్పత్తి, సేవల కోసం సమర్ధవంతంగా పంపిణి చేయుటకు వ్యాపార నైపుణ్యత (మార్కెటింగ్), విక్రయించడానికి ఒక లక్ష్యంను కలిగి ఉండాలి అని జిల్లా పౌర సరఫరాల అధికారి ఉదయ భాస్కర్ తెలియచేశారు. జిల్లా వినియోగదరుల ఉద్యమంలో లబ్ద ప్రతిషతులైన నరసింహులు, వీరారెడ్డి, అంజయ్య, తిరుమల రాధాకృష్ణ, నాగేంద్ర, లక్ష్మి పార్వతి గార్లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదరుల సంఘు అధ్యక్షులు వుడుత రవికుమార్, కార్యదర్శి ఏనుగుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.




# ఆంగ్లభాష పరిజ్ఞానం ప్రతి ఒక్కరికి అవసరం

## నారాయణ ఒలంపియాడ్ స్కూల్‌లో ముగిసిన జిల్లాస్థాయి స్పెల్‌బి కాంపిటేషన్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని స్థానిక భాగ్యనగర్ ధారా వారి తోటలో ఉన్న నారాయణ ఒలంపియాడ్ పాఠశాలలో జిల్లాస్థాయి స్పెల్ బి కాంపిటేషన్ అత్యంత హెూరాహెూరీగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా నారాయణ విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు పోటా పోటీగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏజీఎం పెద్దిరెడ్డి, సాఫ్ట్ స్కిల్స్ హెచ్‌ఓడి సాధిక్, ఆర్అండ్‌డి హెడ్ రాజేష్ మాట్లా డుతూ నేటి ఆధునిక పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ ఎంతో ప్రాధాన్యతను సంతరించుకున్నదని, ఈ ఆంగ్లభాష పరిజ్ఞానం ప్రతి ఒక్కరికి అవసరమని విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి తెలియజేశారు. అలాగే విద్యార్థిని విద్యార్థుల ఆంగ్ల భాష కౌశలాలను చూసి వారిని ఎంతగానో కొనియాడారు. నేటి కాలంలో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. నారాయణ విద్యాసంస్థలు విద్యార్థిని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి అవసరమగు కార్యక్రమాలు అన్నింటిలోనూ ముందుంటుందని సగర్వంగా తెలియజేశారు. ఈ స్పెల్‌బీ కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి బహుమతులను, ప్రశంసా పత్రములను అందించి, అభినందించారు. కార్యక్రమంలో ఏజీఎం పెద్దిరెడ్డి, ఆర్అండ్‌డి హైస్కూల్స్ హెడ్ రాజేష్, సాఫ్ట్ స్కిల్స్ హెచ్‌ఓడి సాధిక్, ప్రకాశం జిల్లా హై స్కూల్స్ కో-ఆర్డినేటర్ శరత్ బాబు, ఆర్ఐ మన్నం శ్రీనివాసులు క్లస్టర్ ప్రిన్సిపల్స్ అయిన వేదవతి, సయ్యద్ నాగూర్‌వలి, ఈ ఛామ్ప్ హెడ్ అభిషేకం, ఈకిడ్స్ హెడ్‌ప్రమీల, విద్యార్థినీ,విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని ఈకార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆరోగ్య మిత్రాలకు నియామకపత్రాలను అందజేసిన కలెక్టర్ దినేష్‌కుమార్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా ఆరోగ్యశ్రీ నెట్వర్క్ హాస్పిటల్స్ నందు పనిచేయుటకు 17 మంది ఆరోగ్య మిత్రాలు, 2 టీం లీడర్‌లను నియమిస్తూ నియామక పత్రాలను జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. బాధ్యతతో ఉద్యోగ విధులు నిర్వర్తించాలని కలెక్టర్ వారికి సూచించారు.

అర్హత కలిగిన అభ్యర్థులను డిగ్రీ మార్కులు, కంప్యూటర్ నైపుణ్య పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా నియమించినట్లు ప్రకాశం జిల్లా ఆరోగ్యశ్రీ ట్రస్ట్ కో ఆర్డినేటర్ డా. హేమంత్ తెలిపారు.

# కమ్యూనిటీ హాల్‌కు బాలినేని శంఖుస్థాపన



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని 24డివిజన్ సమైక్యత నగర్లో రూ 40 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించి తలపెట్టిన కమ్యూనిటీ హాల్‌కు శాసనసభ్యులు బాలినేని శ్రీనివాస రెడ్డి భూమి పూజ చేశారు. బాలినేని మాట్లాడుతూ ఇక్కడ కమ్యూనికే హాలు నిర్మించడానికి రూ.40లక్షలతో త్వరలోనే నిర్మిస్తామని తెలిపారు. ఈ కాలనీలో రోడ్లు మంచినీటి వసతి కాలువలు కల్పించింది నేనే అని అన్నారు. మీకు ఎలాంటి కష్టం వచ్చినా మీకు నేనున్నానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బేతంచెట్టి శైలజ, హరిబాబు, నగర అధ్యక్షుడు కటారి శంకర్, గంటా రామానాయుడు, మాజీ ఎమ్మెల్యే కస్కుర్తి రాజన్న, డివిజన్ అధ్యక్షుడు సత్యనారాయణ, బేతన్, సిద్దు చెంచయ్య పాల్గొన్నారు.

# దామచర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం

## 21వ డివిజన్‌లో వైసిపిని వీడిన నాయకులు, కార్యకర్తలు

## దామచర్ల సమక్షంలో 90 మంది టిడిపి తీర్థం





ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల్లో దామచర్ల జనార్ధన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని వైసిపిని వీడిన 21వ డివిజన్ నేతలు, కార్యకర్తలు భరోసాను ఇచ్చారు. డివిజన్‌కు చెందిన వైసీపీ నాయకులు గాలి శ్రీకాంత్, మెట్ల రామకృష్ణ, విశ్రాంతి తహశీల్దార్ మెర్సి కుమారి, పాలేటి రాజారావు, పల్లె ప్రశాంత్, మద్దెల శివ సాయి వైసీపి వీడి టిడిపిలోకి వచ్చారు. టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానం పలికారు. సుమారు 90 మంది టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం డివిజన్ వారు మాట్లాడుతూ దామచర్లకు గెలుపుకు శక్తివంచన లేకుండా పని చేసి అత్యధిక మెజార్టీని ఇస్తామన్నారు. వైసీపి పాలనలో అన్నీ వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. యువతకు ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులుగా మిగిలారు. యువతకు మళ్లీ ఉపాధి కల్పన రావాలంటే టిడిపి అధికారంలోకి రావాలని దామచర్ల అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ- జనసేన- బీజేపీ కూటమిదే అధికారం

## మళ్లీ చంద్రన్న పాలనలో రాష్ట్రానికి స్వర్ణయగం

## ఆలోచించి ఓటు వేయండి దుర్మార్గపు పాలనను అంతం చేయండి

## తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి

## చిన్నగంజాం నుంచి ఏలూరి సమక్షంలో భారీగా చేరికలు





మార్టూరు, మేజర్‌న్యూస్: రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన బిజెపి కూటమిదే అధికారమని, జగన్ రెడ్డి పాలనకు చరమగీతం పాడేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు సిద్ధమయ్యారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో చిన్నగంజాం మండలం కొత్తపాలెం సత్తాయి మాలపల్లికి చెందిన 30 కుటుంబాలు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగు దేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రగతి బాట పట్టే రోజులు త్వరలోనే ఉన్నాయన్నారు. ప్రజలందరికీ చంద్రన్న పాలనలో మళ్ళీ స్వర్ణయగం రానందన్నారు. ప్రజలంతా ఆలోచించి ఓటు వేసి ముందు సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు.రాష్ట్ర భవిష్యత్తు మన బిడ్డల భవిష్యత్తు కోసం సమర్థవంత మైన, అపార అనుభవం కలిగిన చంద్రన్నకు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్ర సర్వోత్తముఖ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రజల ఆకాంక్షల కనుగుణంగా సర్వేలన్నీ టీడీపీ- జనసేన- బీజేపీ కూటమిదే విజయమని తేటతెల్లం చేశాయన్నారు. ఏబీపీ- సీఓటర్, న్యూస్ 18 మెగా ఒపీనియన్ పోల్ సర్వే ఫలితాలు చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో వణుకు మొదలైందన్నారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమికి ప్రజలు పట్టం కట్టనున్నట్లు జాతీయ మీడియా సంస్థలు అంచనా వేశాయన్నారు. ప్రముఖ మీడియా సంస్థలు అయిన ఏబీపీ- సీఓటర్ తో కలసి నిర్వహించిన సర్వేలో కూటమికి 20 పార్లమెంట్ సీట్లు వస్తాయని పేర్కొంది. మరోవైపు న్యూస్ 18 నిర్వ హించిన మెగా ఒపీనియన్ పోల్ కూడా తెలుగుదేశం- జనసేన- బీజేపీ కూటమే అధికారంలోకి వస్తుందని అంచనా వేసిందన్నారు. జగన్‌రెడ్డి గద్దె దిగే రోజు దగ్గర్లోనే ఉందని, ప్రజలు కూటమికి మద్దతుగా నిలుస్తున్నారని స్పష్టం అవుతోందన్నారు. ఏబీపీసి వోటర్ సర్వే 2024 లోక్ సభ ఎన్నికలలో 45% ఓట్ షేర్‌తో టీడీపీ-జనసేన- బీజేపీ కూటమికి ఘనవిజయం సాధిస్తుందని అంచనా వేసిందని పేర్కొన్నారు. అలాగే టీడీపీ-జేఎస్పీ-బీజేపీ కూటమికి 25 పార్లమెంట్ స్థానాలకు గానూ 20 స్థానాలను కూటమి దక్కించు కుంటుందని ఏబీపీ-సీ వోటర్ సర్వే తెలిపిందని పేర్కొన్నారు.న్యూస్ 18 ఒపీనియన్ పోల్ ప్రకారం టీడీపీ - జేఎస్పీ- బీజేపీ 18 పార్లమెంటరీ స్థానాలను దక్కించుకుంటుందన్నారు. జగన్ రెడ్డి అక్రమ, అవినీతి పాలన ముగింపు దశకు చేరుకుందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి అరాచక పాలనకు వ్యతిరేకంగా నిలుస్తున్నారని సర్వే గణాంకాలే పేర్కొంటున్నాయన్నారు. జగన్ అరాచక పాలనకు ముగింపుకు కౌంట్‌డౌన్ ఇప్పటికే మొదలైందన్నారు. తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు రాజు వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సేరు నరసింహమూర్తి, వల్లెపు సుబ్బారావు, మెడ హనుమంతురావు, దేవర కొండ ధనుంజయ్, వల్లెపు బాలాజీ, వల్లపు ప్రతాపు, వల్లపు లక్ష్మీనారాయణ, బేతలా జోహానుషు బాబు, మేడ శ్రీను, పంది సుగుణ రాజు, సేరు నరసింహారావు, దండిపోగు అంజయ్య, సోపర్ల ఇమ్మాని యేలురెడ్డి, మేడ భవానిప్రసాద్, వల్లెపు గోపి, వెంకటేశ్వర్లు, కుంచాల శ్రీను తదితరులు పార్టీలో చేరారు. రాజు ఉదయ భాస్కర్ రెడ్డి, రాజు, విక్రం నారాయణ రెడ్డి, చేజర్ల వెంకటరమణ,తెడ్డు శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

## వేమూరులో చలివేంద్రం ప్రారంభం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన వేమూరులో గంగోత్రి వాటర్ ప్లాంట్ వారి సౌజన్యంతో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని శుక్రవారం వేమూరు పోలీస్ స్టేషన్ ఎస్ ఐ రాజశేఖర్ ప్రా రంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు గంగోత్రి వాటర్ ప్లాంట్ యజమాని పాముల అనిల్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు.ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేసి ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో సామాజిక సేవ కార్యకర్త అన్నే సుశీల,దళిత నాయకుడు బుస్సా నాగరాజు,పాముల సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో కర్లపాలెం పంచాయతీ ఇందిరానగర్లోని పారిశుధ్య కార్మికులు 10 మందికి దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో షేక్ గఫూర్ ,షేక్ ఖాదర్ వలి , ,అబ్దుల్ గఫూర్ ,షేక్ బహదూర్ బాష ,సయ్యద్ సూహెల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం వారి శివ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న నరేంద్ర వర్మ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్:బాపట్ల పట్టణం స్థానిక చీల్ రోడ్డు సెంటర్ వద్ద నుండి లోక కళ్యాణార్థం శ్రీ స్వామి అమ్మవార్ల దివ్య రథ శోభ యాత్రలో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గ టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కళ్ళం హరినాథ్ రెడ్డి పాల్గొన్నారు.

## మాగుంటను కలసిన ముండ్లమూరు నాయకులు



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు యంపి మాగుంట శ్రీనివాస రెడ్డి, ఆయన తనయుడు రాఘవ రెడ్డిని ముండ్లమూరు నాయకులు శుక్రవారం కలిశారు. వైకాపా నాయకులు, మాజీ సర్పంచ్ బేత పూడి బ్రహ్మయ్య, రామారావు కలిశారు. మాగుంటతోనే తమ పయనం అన్నారు. శనివారం చంద్రబాబు సమక్షంలో మాగుంటతో పాటు టిడిపిలో చేరుతున్నట్లు తెలిపారు. అనంతరం మాగుంట శ్రీనివాస రెడ్డి, రాఘవ రెడ్డిని సన్మానించారు.

# అభివృద్ధికి చిరునామాగా ముద్ర వేసుకున్న ఎమ్మెల్యే అనగాని



రేపల్లె, మేజర్‌న్యూస్: అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పని చేసిన ఎమ్మెల్యేగా అనగాని సత్యప్రసాద్ నియోజక వర్గ ప్రజల హృదయాలలో జరగని ముద్ర వేసుకున్నారు గౌడ్ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ అన్ని సామాజిక వర్గాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ అందరి కష్టంలో పాలుపంచుకుంటూ అన్ని సామాజిక వర్గాలు నా సామాజిక వర్గం అంటూ నియోజకవర్గంలో దూసుకుపోతున్నారు ఇటు నియోజకవర్గ రాజకీ యాలలోనూ అటు రాష్ట్రస్థాయి రాజకీయాలలోనూ తెలుగుదేశం పార్టీ అధినేత అడుగు జాడల్లో నడుస్తూ అన్ని కార్యక్రమాలలో ముందు పాల్గొంటూ యాట్రిక్ సాధించేందుకు సిద్ధమవుతున్నారు. నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడుపుతూ తిరుగులేని నాయకుడిగా నియోజకవర్గంలో అందరివాడిగా పేరు పొందారు. నియోజకవర్గ ప్రజలు తన సొంత కుటుంబ సభ్యులు గా భావించి ఎక్కడ ఎవరికి ఏ కష్టం వచ్చిన తానున్నా నంటూ తన వంతు సహాయ సహకారాలు అందజేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుకున్నారు. నియోజకవర్గంలో గత రెండు పర్యాయములు 2014,2019 ఎన్నికల్లో శాసనసభ్యు లుగా విజయ దుందుభి మోగించి 2014 సంవత్సరంలో టిడిపి అధికారంలో నియోజకవర్గంలో కోట్లాది రూపాయల నిధులతో మారు మూల ప్రాంతాలలో సైతం సీసీ రోడ్లు వేసిన గొప్ప వ్యక్తిగా పేరు పొందారు. ప్రస్తుతం 2024 ఎన్నికల్లో మూడోసారి హ్యాట్రిక్ సాధించే దిశగా అడుగులకు ముందు వేస్తూ నియోజకవర్గంలోని నగరం, నిజాంపట్నం, చెరుకపల్లి, రేపల్లె పట్టణ, రూరల్ ప్రాంత ప్రజలకు చేరువ య్యారు. 2019 ఎన్నికల్లో అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ప్రతిపక్ష పార్టీ ఎమ్మె ల్యేగా అనగాని సత్యప్రసాద్ తనదైన శైలిలో ప్రజలకు మరిన్ని సేవలం దించారు. ప్రతిపక్ష పార్టీ శాసనస భ్యులుగా ఉంటూ అధికార పార్టీ శాసనస భ్యులు చేయలేని అనేక పను లను చేశారని నియోజకవర్గంలో ప్రజలు చర్చిం చుకుంటున్నారు. అభివృద్ధిని కాంక్షించి అభివృద్ధి లక్ష్యంగా శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ అడుగులు వేస్తూ హ్యాట్రిక్ సాధించే దిశగా ముందుకు సాగుతున్నారు త్వరలో జరగనున్న సార్వ త్రిక ఎన్నికల్లో ఎన్నికల్లో ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధించేందుకు సిద్ధంగా ఉన్న రని నియో జకవర్గ ప్రజలు అంటున్నారు. తెలుగుదేశం పార్టీలో రాష్ట్రస్థాయి హోదాలో ఉంటూ కొన్ని ప్రత్యేక జిల్లా లకు సమన్వయకర్తగా వ్యవహరిస్తూ మరో ప్రక్క నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల అవసరాలు కనుగుణంగా వివిధ సేవా కార్యక్రమాలను అందిస్తూ తలలో నాలుకలా మారారు. తాను అందు బాటులో లేకపోయినా తన సోదరులు అనగాని శివప్ర సాద్ ను అందుబాటులో ఉంచి నియో జకవర్గం లో ప్రతి మండలంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారు. మరోసారి అనగాని సత్యప్రసాద్ ను ఎమ్మెల్యే గా గెలి పించుకొని రానున్న ప్రభుత్వంలో మంత్రిగా చూసు కోవాలని నియోజకవర్గ ప్రజలు ఉర్రూతలూగుతున్నారు.

## మాధవికి టీడీపీ టిక్కెట్ కేటాయించడంపై రజక సమాజం హర్షం



మార్కాపురం, మేజర్‌న్యూస్: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో గుంటూరు - 2 నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా వచ్చే ఎన్నికల్లో రజక కుటుంబ సభ్యురాలైన పిడుగురాళ్ల మాధవికి నారా చంద్రబాబునాయుడు అసెంబ్లీ టికెట్ కేటాయించడం యావత్ రాష్ట్ర రజక కుటుంబ సభ్యులు చంద్రబాబు నాయుడుకి రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా కంభం బస్టాండ్‌లోని పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కనిగిరి బాల వెంకటరమణ మాట్లాడుతూ 1983 సంవత్సరము నుండి కూడా తెలుగుదేశం పార్టీతోనే రజకులకు ఇతర బీసీ కులాలకు న్యాయం జరిగిందని వచ్చే ఎన్నికల్లో బీసీలు అంతా ఏకమై తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రజక నాయకులు నరసింహారావు, శివయ్య, మల్లికార్జున్, సుబ్రహ్మణ్యం, సుబ్బయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే వైసీపీ ప్రభుత్వ ధ్యేయం: షేక్ అబ్దుల్ గఫాం



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ ధ్యేయంగా సీఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డులోని నక్కలతిప్పలో వైసిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ నవరత్నాల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేసినట్లు తెలిపారు. వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వర్గాల పేదలకు న్యాయం చేస్తున్న వైసీపిని ఆదరించాలని అన్నారు. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి దద్దాల నారాయణ, ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాణిక్యరావు, మున్సిపల్ కోఆప్షన్ చింతం శ్రీను,గూడూరు అబ్రహం లింకన్, కౌన్సిలర్లు శ్రీరామ్ సతీష్, దేవరాజ్, మాజీ ఏఎంసి చైర్మన్ సరితా రెడ్డి, వైసీపి నాయకులు పెన్నా ఏడుకొండలు, దాసరి మురళి, షేక్ నాయిబ్ రసూల్, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సదానందం, లాయర్ ఫయాజ్, నాలి వెంకటేశ్వర్లు, ఖాదర్ బాషా, రామసుబ్బారెడ్డి, వెంకట్రావు, జిలాని, ఉడుముల లక్ష్మీనారాయణ రెడ్డి, కన్నమర్లపూడి లక్ష్మి, నాగమణి, ఇండ్ల భవాని, భాగ్యమ్మ, గృహ సారధులు పాల్గొన్నారు.

## పపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జి.వి.యస్.యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్.లక్ష్మీ సుధారాణి అధ్యక్షతన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వినియోగదారుల హక్కుల గురించి, వాటికి భంగం కలిగినప్పుడు న్యాయ పరిహారం పొందే మార్గాల గురించి తెలిపారు. అధ్యాపకులు మాట్లాడుతూ వినియోగదారుల బాధ్యతల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాప కేతర సిబ్బంది పాల్గొన్నారు.

## జరుగుమల్లి పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

- మంత్రి ఆదిమూలపు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని జరుగుమల్లి పంచాయతీని ఆదర్శ గ్రామా పంచాయతీగా తీర్చిదిద్దుతానని రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసిపి సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు పేర్కొన్నారు. శుక్రవారం పంగులూరి వారి పాలెం గ్రామంలో వచ్చిన సందర్భంగా గ్రామాల్లో ఉన్న సమస్యలను జరుగుమల్లి పంచాయతీ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ గ్రామం అభివృద్ధికి కృషి చేస్తానని ఈ గ్రామాన్ని రూపురేఖ లు మార్చి ఆదర్శ గ్రామంగా అన్ని మౌలిక సదుపాయాలతో కల్పించే విధంగా కృషి చేస్తానని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, మండల ఉపాధ్యక్షులు దుంప అనిల్ కుమార్ రెడ్డి, మండల జేఏసీ కన్వీనర్ టి.రామ చంద్రయ్య, మధుసూదన్, జిల్లా ప్రచార కమిటీ కె.ప్రశాంత్ రెడ్డి, పెద్దిరెడ్డి బాలకోటు, ఐ.వెంకటేశ్వర్లు, కే.వెంకటేశ్వర్లు, జిల్లా వైసీపీ నగర విభాగ అధ్యక్షు రాలు పళ్ళ అనురాధ పాల్గొన్నారు.

# 17న ప్రజాగళం బహిరంగ సభను జయప్రదం చేయండి



కొండపి, మేజర్‌న్యూస్: ఈ నెల 17న గుంటూరు జిల్లా చిలకలూరిపేట సమీపంలో జరగనున్న ప్రజాగళం సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్యే స్వామి తెలిపారు. శుక్రవారం స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సభకు ముఖ్య అతిథులు గా దేశ ప్రధాని నరేంద్ర మోడీ, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, హాజరు కానున్నట్లు చెప్పారు. నియోజకవర్గం లోని 6 మండలాల నుంచి తెదేపా, భాజపా, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఎన్నికలు రానున్న నేపథ్యంలో జరిగే ఈ సభతో అధికార పక్షానికి చుక్కలు కనిపించడం ఖాయం అని చెప్పారు. మరల నియోజకవర్గంలో తెలుగు దేశం జెండాను ఏఅగురవేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రానున్న సర్వాత్రిక ఎన్నికల్లో భాజపా, జనసేనలతో కలసి పార్టీని గెలిపించాల్సిన భాద్యత ప్రతి ఒక్క కార్యకర్త పై ఉందన్నారు. అధికార పార్టీ ఆగడాలను ఎండ గట్టారు. ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పాలనలో రాష్టం అదోగతి పాలైందన్న విషయం గుర్తు చేసారు. అసమర్ధ ముఖ్యమంత్రి చేష్టల తో ఉద్యోగులు, సామాన్యులు విసిగిపోయారన్నారు. రాష్టం అప్పుల కుప్పగా మారిందన్నారు. అభి.వృద్ధి శున్యం గా మారిందని, రాజధాని ని రాజకీయం చేసిన సీఎం, రాష్ట్ర ప్రజల భవిష్యత్ తో ఆడుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ చీకటి పాలనకు కాలం చేలే రోజులు దగ్గర పడ్డాయాని ఎమ్మెల్యే అన్నారు. ఇక నియోజకవర్గం లో కొత్తగా బాధ్యత లు చేపట్టిన అధికార పార్టీ ఇంచార్జి, రాష్ట్ర మంత్రి సురేష్ తీరును విమర్శించారు. ఎన్ని కుయుక్తులు పన్నిన కొండపిలో తెదేపా విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. కార్యక్రమంలో భాజపా నియోజకవర్గ ఇంచార్జి బీ బాలకోటయ్య, జనసేన నియోజకవర్గ నాయకులు మనోజ్ కుమార్, మాజీ ఏఎంసీ గొర్రెపాటి రామయ్య, మండలపార్టీ అధ్యక్షులు బీ. యలమందనాయుడు, ఒంగోలు పార్లమెంట్ యువత కార్యదర్శి దేపూరి మస్తాన్, నాయకులు నారాయణ స్వామి, కెవిబీ వసంతరావు, నర్సారెడ్డి, కృష్ణారెడ్డి, రామూర్తి నాయుడు, సోమయ్య, సుబ్బారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డుకు కరణం వెంకటేష్ శంకుస్థాపన

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు శంఖుస్థాపన చేశారు. స్థానిక దేవాంగపురి పంచాయితీలోని హస్తినాపురంలో నూతనంగా మంజూరైన సీసీ రోడ్డుకు శుక్రవారం కరణం వెంకటేష్ బాబు శంఖుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్‌బాబు మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణానికి నూతనంగా రూ. 7లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసాది అంకాలరెడ్డి, పృథ్వి ధనుంజయ్, నాసిక హనుమంతరావు, గుంటూరు వెంకట సుబ్బారావు, బక్క శ్రీనివాసరెడ్డి, గోలి నాగరాజు, దివి జయరావు, అందే సుబ్బారాయుడు, సిహెచ్ రమణయ్య, శివనాగులరెడ్డి, బట్టు బాబురావు, పింజల శివన్నారాయణ, అన్నపు రాజేశ్వరరావు, బండపల్లి సత్యనారాయణ దేవు, అద్దంకి రెడ్డి, రామిరెడ్డి, నగర్ వినాయక కమిటీ సభ్యులు తదితరులున్నారు.



## వృద్ధాశ్రమానికి డీవీ సురేష్ సాయం

చీరాల, మేజర్ న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల అసిస్టెంట్ గవర్నర్ దోగుపర్తి వెంకట సురేష్ వృద్ధాశ్రమానికి తన వంతు సాయం అందజేశారు. స్థానిక సాల్మన్ సెంటర్‌లోని పాండురంగ వృద్ధాశ్రమానికి శుక్రవారం దోగుపర్తి వెంకటసురేష్ రోటరీ క్లబ్ సభ్యులతో కలిసి బియ్యం మరియు నిత్యవసర వస్తువులు, కూరగాయలు, పండ్లు ఆశ్రమ నిర్వాహకుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకుడు వీబీవీ సత్య నారాయణ మాట్లాడుతూ తాటికొండ సంపూర్ణ జ్ఞాపకార్థం దోగుపర్తి వెంకట సురేష్ ఆర్థిక సాయంతో రెండు బస్తాల బియ్యం, నిత్యవసర వస్తువులు, కూరగాయలు, పండ్లు ఆశ్రమానికి అందజేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ కార్య క్రమంలో మామిడాల శ్రీనివాసరావు, చీరాల కృష్ణమూర్తి, పోలుదాసు రామకృష్ణ, జీవై ప్రసాద్, సత్యనారాయణ తదితర రోటరీ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఉన్నత పాఠశాల సందర్శన

పొదిలి, మేజర్ న్యూస్ : జిల్లా బాలిక అభివృద్ధి అధికారిని (జీసీడీవో) ఎం.ప్రమోద శుక్రవారంనాడు పొదిలి బాలుర ఉన్నత పాఠశాల, నందు సందర్శించారు. పాఠశాల లోని వృత్తి విద్య కోర్సులైన ఐటి, ఐటిఈఎస్, అపీరల్, తరగతులను పరిశీలించారు. ల్యాబ్, రికార్డులు, ఒకేషనల్ మెటీరియల్, పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయురాలు పి కరీమున్ బీబీ, ఉపాధ్యాయులు లక్ష్మి ప్రసన్న, మల్లయ్య వారి బోధన విధానం తెలుసుకున్నారు.



## పేద విద్యార్థులకు కాస్మోటిక్, పోషకాహార కిట్లు పంపిణీ

తర్లుపాడు, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనిశుక్రవారం 16- మంది పేద విద్యార్థులకు బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించిన కాస్మోటిక్, పోషకాహార కిట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముత్తోజ్ సుధాకర్, ప్రాజెక్టు డైరెక్టర్ గోసు శ్రీనివాసులు, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి చంద్రశేఖర్ రెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిగ్




హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ వారు పేద విద్యార్థులకు ప్రతి నెల 200 రూపాయలు విలువచేసే వస్తువులను అందించడం తల్లిదండ్రులకు ఆర్థికంగా ఎంతో మేలుచేసినవారుఅవుతున్నారన్నారు. ఇలాంటి సహకారం పొందిన పేద విద్యార్థులు అందరూ సర్వతో ముఖ అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మీరు కూడా ఉన్నత స్థాయికిచేరుకున్ననాడు ఇలాంటి సంస్థలు చేస్తున్న ఉప కారాన్ని గుర్తుంచుకొని ఎంతోమంది పేద విద్యార్థులకు ఉపయోగపడాలని కోరారు. విద్యలో రాణించి ఉన్నత స్థాయికి ఎదిగిననాడు పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి కీర్తి ప్రతిష్టలు దక్కుతాయి అన్నారు. ప్రతినెల పేద విద్యార్థులకు ఆర్థికంగా సహకరిస్తున్న బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ముత్తోజు సుధాకర్ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, పేద విద్యార్థులు పాల్గొన్నారు.

## 17న బిజెపి, టిడిపి, జనసేన బహిరంగ సభను విజయవంతం చేయండి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారత ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ 5 కోట్ల ఆంధ్రుల ఆశయాలు నెరవేర్చుటకు చిలకలూరిపేటలో ఎన్‌డిఏ కూటమితో జరగబోయే బహిరంగ సభకు భారీ స్థాయిలో కార్యకర్తలు అభిమానులు పాల్గొని సభను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. భారతీయ జనతా పార్టీ ఆదేశాలు మేరకు ఎన్‌డిఏ కూటమి బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించే విధంగా గిద్దలూరు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరు కృషి చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు యాదవ్, రూరల్ అధ్యక్షుడు కాకునూరు తిరుపాల రెడ్డి, ప్రకాశం



జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా, గిద్దలూరు ఓబీసీ నియోజకవర్గ ఇన్చార్జి డివి వరప్రసాద్, గిద్దలూరు టౌన్ ఓబీసీ అధ్యక్షుడు కొప్పుల నరసింహులు, బిజెపి సీనియర్ నాయకుడు ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలం వల్లూరు సమీపంలో గల ఢిల్లీ హైవే దాటిన తర్వాత కందుకూరు నుండి టాటా మినీ ట్రక్ లారీ వెనుక భాగాన సంఘటన స్థలంలోనే ఒకరు మృతి చెందగా, మరొకరు తీవ్ర గాయాలు పాలైన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం గురువారం రాత్రి 11 గంటల సమయంలో ఒంగోలు మదర్ తెరిస్సా కాలనీకి చెందిన షేక్ కొమ్రుద్దీన్, ఒంగోలు వెంకటేశ్వర కాలనీ చెందిన మాదాల బాలాజీ కందుకూరు నుండి ఒంగోలు వైపు వెళ్ళుటకు టాటా మినీ ట్రక్‌లో బయలుదేరి వల్లూరు సమీపంలోనే పి.ఆర్.ఎల్ పెట్రోల్ బంకు వద్దకు రాగానే ముందున్న లారీ వెనుక భాగాన్ని ఢీకొనడంతో సంఘటన స్థలంలో షేక్ క మృద్దీన్ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తీవ్రంగా గాయాలు పాలైన బాలాజీని వైద్య చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## బాటసారుల దాహార్తి తీరుస్తున్న శ్యామల కాశిరెడ్డి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు వెలిగండ్ల మండలంలో కెనరా బ్యాంక్ ఆవరణంలో ప్రముఖ పారిశ్రామికవేత్త శ్యామల కాశిరెడ్డి ఆధ్వర్యంలో శ్యామల వెంకట రెడ్డి ఫౌండేషన్ సౌజన్యంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది ప్రధాన రహదారిలో ఏర్పాటు చేయటంతో ప్రతిరోజు బ్యాంకు పనుల నిమిత్తం వచ్చేవారు, బస్సు ప్రయాణికులు, పాదచారులు, స్థానికులు, ద్విచక్ర వాహనదారులు, ఆటోల్లో వెళ్లే ప్రజలు కూలింగ్ వాటర్ కావటంతో తాగి సీసాల్లో పట్టుకెళుతున్నారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో వేసవి ఎండల్లో దాహార్తి నిమిత్తం కూలింగ్ చలివేంద్రాలను ఏర్పాటు చేసి బాధ్యతగా నిర్వహిస్తున్న శ్యామల కాశిరెడ్డిని ప్రజలు అభినందిస్తున్నారు. ప్రారంభం నుంచి ప్రతిరోజూ చదివేంద్రంలో దాదాపు 700 లీటర్ల మినరల్ వాటర్ పోయిస్తూ ప్రజలకు కూలింగ్ వాటర్ అందిస్తున్నారు.



## పేస్‌లో సృజన 2కే 24 టెక్నికల్ ఫెస్ట్ వేడుకలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సృజనా 2కే 24 టెక్నికల్ ఫెస్ట్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ కళాశాల నుండి దాదాపు 1500 మంది విద్యార్థినీ విద్యార్థులు పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, టెక్నికల్ క్విజ్, ప్రాజెక్ట్ ఎక్స్ పో మొదలగు పోటీలలో పాల్గొని వారి ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటుచేసిన వివిధ రకాల స్టాల్స్, ఫ్లాష్ మాబ్స్ ఆకర్షంగా నిలిచాయి. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఈ టెక్నికల్ ఫెస్టులు విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలు భావ వ్యక్తీకరణ, సృజనాత్మకతలను వెలిగి వెలికితీయుటకు దోహదపడ ˘తాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, అడ్మినిస్ట్రేటర్ ఆఫీసర్ ఎం.రమణ బాబు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే.రూప అక్కేష్, డీన్ ఆఫ్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, ఫెస్ట్ కన్వీనర్ శ్రీనివాసరావు, విభాగాధిపతులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని ఈ టెక్నికల్ ఫెస్ట్‌ని విజయవంతం చేశారు.



## సంతోష్‌కు కరణం వెంకటేష్ నివాళులు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌బాబు దేవరపల్లి సంతోష్‌కు ఘన నివాళి అర్పించారు. మండలంలోని ఈపూరుపాలెం గ్రామం హరిజనవాడలో నివాసముంటున్న దేవరపల్లి సంతోష్ గత కొంత కాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతూ చికిత్స పొందుతూ శుక్రవారం మరణించాడు. విషయం తెలుసుకున్న కరణం వెంకటేష్‌బాబు దేవరపల్లి సంతోష్ నివాస గృహానికి చేరుకుని, ఆయన పార్థీవ దేహానికి పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించారు. అనంతరం సంతోష్ కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి కుమార్‌బాబు, నరేష్, మల్లెల లలితా రాజశేఖర్, బండికళ్ళ నరేష్ తదితర వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## పదవతరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఉయ్యాలవాడ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేయడం జరిగినది. దాత బత్తుల చిన్న రామయ్య కుమారుడు బత్తుల సుబ్రమణ్యం ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేసిన దాత బత్తుల చిన్న రామయ్య కుమారుడు బత్తుల సుబ్రమణ్యంను అభినందించారు. బత్తుల రామయ్యను సన్మానించారు. ఈ సందర్భంగా చిన్ని ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్ మాట్లాడుతూ మా పాఠశాలోకూడ పదవతరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేయాలని ఒక ఉపాధ్యాయుడు అడగా వెంటనే మాగులూరి శ్రీకాంత్ ఫోన్ చేసి వరలక్ష్మి జ్యూవెలర్స్ మోదాల వేంకటేశ్వర్లు అడిగిన వెంటనే దాత బత్తుల సుబ్రమణ్యం సహకారంతో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంటి పట్టాల పంపిణీలో కౌన్సిలర్ రమేష్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నగరపంచాయితీ పరిధిలోని కోటగడ్డ వీధి(6)వ సచివాలయంలో నవరత్నాలలో భాగంగా జగనన్న ఇస్తున్న ఇంటి స్థల హక్కు (రిజిస్ట్రేషన్) పత్రాలను( పట్టాలను) లబ్ధిదారులకు సచివాలయంలో అర్హులైన వారికి 11వ వార్డు కౌన్సిలర్ లోక్కు రమేష్ ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టాలు తీసుకున్న వారు మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులకు, 11వ వార్డు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ కార్యదర్శి వైపి రంగయ్య, వార్డ్ కౌన్సిలర్ సచివాలయ సిబ్బంది, అర్హులైన పట్టాదారులు పాల్గొన్నారు.



# ఉభయ దేవాలయాలను దర్శించిన కోటి లింగాల శైవ క్షేత్ర పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శివ స్వామి




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండల కేంద్రంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రసిద్ధి ఆలయాలు శ్రీశ్రీ పార్వతి త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారిని బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయాలను భారత ధర్మ దేవత బిరుదులు తాళాయపాలెం కోటిలింగాల శివ క్షేత్ర పీఠాధిపతులు శ్రీ శ్రీ శివ స్వామి దర్శించుకున్నారు. 2019 ఎన్నికల మాదిరిగానే 2024 లో కూడా కేంద్రంలో భారతీయ జనతా పార్టీ హిందువుల పార్టీ అయినటువంటి పార్టీ మరల అధికారంలోకి రావాలని సనాతన ధర్మం వర్ధిల్లాలని ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల సాంప్రదాయం ప్రకారం ఆలయాల చైర్మన్ ఇమ్మడిశెట్టి సుబ్బారావు కార్యనిర్వహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి ఆదేశాల మేరకు ఆలయాల అర్చకులు ధూపాటి విశ్వన్నారాయణ శాస్త్రి ప్రసాద శర్మలు శివ స్వామి వారికి వారి బృందానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయాలలో విశేష పూజలు నిర్వహించారు. శివాలయంలో అభిషేకాలు నిర్వహించారు అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు నిర్వహించి కోటిలింగాల సేవ క్షేత్ర పీఠాధిపతులకు అగ్ర తాంబూలం ఇచ్చి ఆశీర్వచనాలు అందజేశారు. దేశం సుభిక్షంగా ఉండాలంటే 2024లో కూడా బిజెపి ప్రభుత్వం సనాతన ప్రభుత్వం తప్పక మరల అధికారంలోకి రావాలని విజయ శంఖారావాన్ని శుక్రవారం విజయవాడ నుండి ఇంద్రకీలాద్రి అమ్మవారిని దర్శించుకొని అనంతరం కోటిలింగాల శైవ క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తదుపరి శ్రీశైలంకి తూర్పు ముఖ ద్వారం అయినటువంటి త్రిపురాంతకం ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి విజయ శంఖారావానికి నాంది పలకాలని స్వామి దర్శించుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రిపురాంతక క్షేత్ర పరిరక్షణ విభాగ్ అధ్యక్షులు రాష్ట్ర దేవాదాయ శాఖ హెచ్డిపిటి జిల్లా సభ్యులు యామర్తి ధనుంజయ రావు, కోటిలింగాల శివ క్షేత్ర ఆస్థాన పండితులు, శివ స్వామి శిష్య బృందం అలాగే త్రిపురాంత క్షేత్ర పరిరక్షణ విభాగ్ సభ్యులు ఆర్ఎస్ఎస్ ఖండ విభాగ్ సభ్యులు ఎస్ ఎస్ ఎన్ బాబు విహెచ్పి ధర్మ ప్రచార్ కె.వి.రమణారెడ్డి. వరయూరి నరసింహారావు, ఎస్-ఎస్ఎఫ్ ధర్మ ప్రచార చిట్టి దుర్గారెడ్డి, త్రిపురాంతకం ఆలయాల మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పబ్బిశెట్టి మల్లికార్జున రావు, కాసుల సత్యం సుబ్బారావు, మాజీ ఎంపీపీ నీడిగంటి జయప్రకాష్ ఎలిశెట్టి సూర్యనారాయణ, శివ స్వాములు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు వందలాదిగా పాల్గొని స్వామివారి విజయ శంఖారావం కార్యక్రమాన్ని స్వామి అమ్మవార్ల సందర్శన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# మా నాన్నను గెలిపించండి.. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తారు

## ఎన్నికల ప్రచారం నిర్వహించిన కృష్ణ చైతన్య

పొదిలి,మేజర్ న్యూస్ : మా నాన్న అన్నా వెంకట రాంబాబును మార్కాపురం ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తారని గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య అన్నారు. శుక్రవారం స్థానిక పదో వార్డులో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి రానున్న ఎన్నికల్లో వైసీపీని అధికారంలోకి తీసుకురావడంతో పాటు తన తండ్రి అన్నా వెంకట రాంబాబును గెలిపించాలని కోరారు. పేదలకు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే సీఎం గా మరోమారు జగన్మోహన్ రెడ్డిని గెలిపించాలన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమానికి వచ్చిన కృష్ణ చైతన్యకు ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు.. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కృష్ణ చైతన్యకు పలువురు నాయకులు పూలమాలు చేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాస్ రెడ్డి, కేవీ రమణారెడ్డి, మండల కన్వీనర్ హనీమూన్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ షేక్ నూర్జహాన్ బేగం, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ కోవెలకుంట నరసింహారావు, మాజీ జెడ్పిటిసి సాయిరాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీను, జిల్లా కార్యదర్శి గోలమారి చెన్నారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి,క్లాస్ వన్ కాంట్రాక్టర్ కల్లం సుబ్బారెడ్డి, శివాలయం చైర్మన్ ఎక్కలి శేషగిరిరావు, మాజీ పట్టణ అధ్యక్షులు షేక్ రబ్బానీ భాషా,ఆర్యవైశ్య నాయకులు తతా సత్యనారాయణ, మాదాలవారి పాలెం సొసైటీ అధ్యక్షులు ఆనికాళ్ళఈశ్వర్ రెడ్డి, రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి,మాజీ అధ్యక్షులు కొత్తపులి బ్రహ్మారెడ్డి, రాములవీడు శ్రీనివాసరెడ్డి,కొత్తూరు శీను, వైకాపా ఏరియా కోఆర్డినేటర్ సుధాకర్ రెడ్డి, సర్పంచులు అంబవరపు నారాయణరెడ్డి, రెడ్డిబోయిన సుబ్బయ్య, ఆవుల వెంకట సుబ్బారెడ్డి, ఉద్యోగుల సంఘం నాయకులు గూడూరి వినోద్




,మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ మహబూబ్ బాషా, షేక్ మస్తాన్ వలీ, మాజీ వార్డు సభ్యులు చోటా ఖాసిం, ఆవుల చంద్రశేఖర్ రెడ్డి, మండల సేవాదళ్ అధ్యక్షులు వర్షం ఫిరోజ్ ,మాజీ ఎంపీటీసీ షేక్ గౌసియా బేగం, షేక్ నాయబ్ రసూల్, నగర పంచాయతీ బీసీ సెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లాపురం నరసింహులు, నగర పంచాయతీ అధికార ప్రతినిధి కోగర వెంకట్రావు ,గుంటూరి పిచ్చిరెడ్డి, దోర్నాల వరలక్ష్మి , మైనార్టీ నాయకులు రోటి యస్థాని, మందలపు శ్రీనివాస్ రెడ్డి, మైనార్టీ నాయకులు ముల్లా సుకూర్, ముల్లా హసన్ వలి, ముల్లా జాకీర్ , షేక్ రియాజ్ , షేక్ నాసరవలి, షేక్ సందని, ముక్కు శ్రీనివాసరెడ్డి, తాతిరెడ్డి చలమారెడ్డి, కలశం అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సీఎం సహా నిధి చెక్కుల పంపిణీ...**

స్థానిక పదవ వార్డులో ముఖ్యమంత్రి సహా నిధి క్రింద ఏడు లక్షల 35 వేల చెక్కులను లబ్ధిదారులకు గిద్దలూరు శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ సమన్వయకర్త అన్నా వెంకట్ రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ,పట్టణ వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# రైజ్‌లో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం




టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక వల్లూరు సమీపంలో రైజ్ కృష్ణ సాయి గ్రూప్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం యువజన సంక్షేమ శాఖ స్టెప్ ఒంగోలు, రైజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ సంయుక్తముగా విద్యార్థులకు ప్రపంచ వినియోగదారుల హక్కుల వినియోగముపై అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు కళాశాల కరెస్పాండెంట్ శిద్దా హనుమంత రావు తెలియచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా సివిల్ సప్లై అధికారి ఉదయభాస్కర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పుట్టిన నాటి నుండి చనిపోయే వరకు వినియోగ దారుడిగా ఉంటాడని కావున వినియోగ దారుల హక్కుల గురించి ప్రతివక్కరు తెలుసుకొని ఎటువంటి మోసాలకు గురికాకుండా వ్యవహరించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మాగులూరి నాగేశ్వరరావు (చైర్మన్ సిఎపిసిట) మాట్లాడుతూ వినియోగదారుల హక్కులు, మనదేశంలో ఏర్పాటు చేసుకున్న చట్టాల గురించి, వినియోగదారుడు నష్టపోయినప్పుడు ఫోరమ్‌లో ఎలా కేసు నమోదు చేసుకోవాలి, నష్టపరిహారం ఎలా పొందాలి లాంటి పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కల్తీల విషయములో వస్తువులను ఎలా గుర్తించాలి అను విషయాలను ఫుడ్ కంట్రోలర్ ఆఫీసర్ ప్రభాకర్, కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎవి భాస్కరరావు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులు మాత్రమే కాకూండా అధ్యాపకులు కూడా ఎన్నో తెలియని విషయాలను తెలుసుకొనే అవకాశము ఉన్నదని, విద్యార్థులు తెలుసుకొన్న విషయాలను వారి కుటుంబ సభ్యలకు కూడా తెలియ చేయాలనీ తద్వారా ఎవరు కూడా నష్టపోకుండా ఉండవచ్చునని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సంపత్ కుమార్ పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై అవగాహన

బేస్తవారిపేట, మేజర్‌న్యూస్: మండలంలోని మండల ప్రజా పరిషత్ ఆఫీస్ నందు శుక్రవారం ఓటర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీడి భాస్కరరావు, ఎంపీడీవో టి.పార్వతి, ఏపీవో కే.గురు వరకుమార్, ఈవోపిఆర్డి రామాంజనేయులు, సీనియర్ అసిస్టెంట్ కరీముల్లా, ఈసీ పి.బాలకృష్ణ, టిఏలు ఏ.రమేష్, ఈ.గురు మూర్తి, ఐ.వసంతా చారి, జే.కాశీ రావు, బి.ప్రవీణ్, పి.శంకరయ్య, కంప్యూటర్ ఆపరేటర్లు జె.నాని బాబు, సి.అంకమరావు, రవికుమార్, బిఎఫ్‌టి శోభారాణి, ఫీల్డ్ అసిస్టెంట్లు ఏలి వసంత కుమార్, జి.విజయ్, వెంకటేశ్వర్లు, ఆకుల ధనలక్ష్మి, బి.ఆంజనేయులు తదితర సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# డీప్‌బోర్‌ను వెంటనే రిపేర్ చేయిస్తాం

పొదిలి,మేజర్‌న్యూస్ : డీప్‌బోర్‌ను వెంటనే రిపేరు చేయించి మంచినీటి సమస్య పరిష్కారం చేస్తామని నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖరరెడ్డి చెప్పారు. విశ్వనాథపురంలోని మూడో లైన్‌లో డీప్‌బోర్ మరమ్మతులకు గురి కావటంతో స్థానికులు నీటి సమస్య ఎదుర్కొంటున్న విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకవచ్చారు. దీనిపై స్పందించిన కమిషనర్ వెంటనే డీప్‌బోర్ మరమ్మతులు చేయిస్తానని చెప్పారు.



# మృతురాలి కుటుంబానికి రూ.10వేలు అందచేత

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద పట్టపు పాలెం గ్రామ సచివాలయం నందు ఇటీవల సున్నపు.శివ కుమారి అనే మహిళ హార్ట్ ఎటాక్‌తో మృతి చెందిన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం మృతురాలి కుటుంబానికి తక్షణ సహాయంగా రూ.10వేలు మంజూరు చేసింది. సర్పంచ్ ఆవల జయరామ్ మృతురాలి కుమారుడికి నగదును శుక్రవారం అందించారు. ఈ కార్యక్రమంలో వై.ఎస్.ఆర్.సీ.పీ అధ్యక్షులు ఆవల సోమయ్య, సచివాలయం కన్వీనర్స్ ఆవల జయరామ్, పుల్లా హరిబాబు, సచివాలయ కార్యదర్శి మాలకొండయ్య, సంక్షేమ కార్యదర్శి పాకాల సుదర్శన్ పాల్గొన్నారు.



# వినియోగదారులు వస్తు కొనుగోలులో జాగ్రత్త వహించాలి

పొదిలి రూరల్, మేజర్ న్యూస్ :వస్తువులు, ఆహార పదార్థాల కొనుగోలులో వినియోగదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పొదిలి నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పొదిలి తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో వినియోగదారుల రక్షణ సమితి అధ్యక్షులు ధర్నా శి రామారావు అధ్యక్షతన జరిగిన ప్రపంచ వినియోగ దారుల హక్కుల దినోత్సవ సభలో పాల్గొని మాట్లాడారు. వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు ఆ వస్తువు గడువు ఎంతవరకు ఉంది, ఎంఆర్పి ధర ల వివరాలు తెలుసుకోవాలన్నారు. నగర పంచాయతీ పరిధిలో ప్రజల నుంచి వచ్చే సమస్యలపై స్పందించటం జరుగుతుందన్నారు. ఎంఈఓ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ పొదిలి వినియోగదారుల రక్షణ సమితి చేస్తున్న సేవలు అభినందనీయమని, వినియోగదారులు ముఖ్యంగా వస్తువుల కొనుగోలులో పరిశీలన చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పొదిలి వినియోగదారుల సమితి అధ్యక్షులు దర్నాసి రామారావు మాట్లాడుతూ మండలంలోని వినియోగదారుల రక్షణ సమితి సభ్యులు వినియోగ దారుల హక్కులు,చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నకిలీ వస్తువులను ప్రోత్సహించరాదన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఇట్ల అరుణ, వినియోధుల రక్షణ సమితి ప్రధాన కార్యదర్శి జిబి సా, కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎం అనురాధ, నియోధాల రక్షణ సమితి గౌరవ సలహాదారులు ఎలమందరెడ్డి, జానీ ఈసీ పాచ్చా, కొండయ్య, వ్యాయామ ఉపాధ్యాయురాలు షకీలా, సభ్యులు పాల్గొన్నారు. అనంతరం 8 9 తరగతుల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ ద్వితీయ, తృతీయ స్థానాల్లో విజేతలైన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.



# నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరేస్తా

## - యడవల్లి శంఖారావంలో ముత్తుముల





గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాబోయే ఎన్నికల్లో గిద్దలూరు నియోజకవర్గంలో తెలుగుదేశం జెండా ఎగరేస్తానని టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తుముల అశోక్ రెడ్డి అన్నారు. రాచర్ల మండలం యడవల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన శంఖారావం కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి ఇన్చార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి గ్రామంలో తెలుగుదేశం జెండాను ఆవిష్కరించి, ఇంటింటికి తిరిగి టిడిపి జనసేనల ఉమ్మడి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు మహిళలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామసభలో వారు మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలో ప్రత్యర్థులు ఎన్ని కుయుక్తులు పన్నిన రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో ఘనవిజయం సాధించి తీరుతానన్నారు. పక్క నియోజకవర్గాల నుంచి వచ్చిన వలస పక్షులను నమ్మే పరిస్థితులలో గిద్దలూరు ప్రజలు లేరని, గతంలో రెండుసార్లు పక్క నియోజకవర్గ నాయకులను నమ్మి మోసపోయారని గుర్తు చేశారు. గత ఎన్నికల్లో రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ వచ్చిన ఎమ్మెల్యే ఇప్పుడు ఎక్కడ ఉన్నాడని ప్రశ్నించారు. తాను శాసనసభ్యులుగా ఉన్న సమయంలో గిద్దలూరు నియోజకవర్గంలో మరియు గ్రామాల్లో ఎంతో అభివృద్ధి, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించానని నియోజకవర్గ ప్రజలంతా నా కుటుంబ సభ్యులనే భావనతో సేవ చేశానే తప్ప ఏ ఒక్క రోజు రాజకీయ కక్ష సాధింపు చర్యలు చేయలేదన్నారు.

గత ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ నియోజకవర్గ ప్రజలతోనే ఉన్నానని, గత 15 ఏళ్లుగా రాయకీయంగా గిద్దలూరు నియోజకవర్గంలోనే ఏ సమయంలోనైనా ప్రజలకు అందుబాటులో ఉన్నానే తప్ప, పక్క నియోజకవర్గాలకు పోలేదన్నారు. రాబోయే ఎన్నికలు గిద్దలూరు నియోజకవర్గంలో స్థానికంగా ప్రజల మధ్య నివాసం ఉండే నాకు, పక్క నియోజకవర్గాల నుండి వలస వచ్చే నాయకులకు అని, గిద్దలూరు ప్రజలు ప్రతీ ఒక్కరూ సైకిల్ గుర్తు పై ఓటు వేసి స్థానికుడనైన నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించి, పక్క నియోజకవర్గాల నుండి గిద్దలూరుకు వలస వచ్చే నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కటికే యోగానంద్, స్థానిక టీడీపీ నాయకులు సర్పంచ్ భవనం పుల్లారెడ్డి, భవనం శ్రీధర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇరగనబోయిన గోపాల్, మొర్రి వెంకటేశ్వర్లు, నీలోజీ లక్ష్మి నారాయణ, వెన్నం శ్రీనివాసరెడ్డి, కీర్తి పెద్ద వెంకటయ్య, కంబాల వెంకటేశ్వర్లు, పఠాన్ ఫిరోజ్ ఖాన్, కొండారెడ్డి, పాండు, అచ్చయ్య, పాశం పెద్ద వీరయ్య, సిద్దయ్య, మరియు మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నాయకుడిని పరామర్శించిన గోరంట్ల

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పోలవరం గ్రామంలో టిడిపి కార్యకర్తను దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ గోరంట్ల రవికుమార్ పరామర్శించారు. ఆ గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు కొర్రపాటి సుబ్బారావు ఇటీవల రోడ్డు ప్రమాదం లో గాయ పడ్డాడు. గుంటూరు హాస్పిటల్ చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. రవి కుమార్ వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు కూరపాటి శ్రీను, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 17న ప్రజా గళం సభను విజయవంతం చేయండి

దొనకొండ, మేజర్‌న్యూస్: ఈనెల 17వ తేదీన చిలకలూరిపేటలో నియోజకవర్గంలోని బోప్పిడి గ్రామం వద్ద టిడిపి జనసేన బిజెపి కూటమి తలపెట్టిన ప్రజా గళం సభను విజయవంతం చేయాలని మండల



తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సమావేశమై మాట్లాడుతూ దొనకొండ మండలం నుంచి అధిక సంఖ్యలో నాయకులు కార్యకర్తలు ప్రజలు తరలిరావాలని కోరారు. పార్టీ ఆధ్వర్యంలో రవాణా సౌకర్యం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మన్నం గాలయ్య, కొత్తం రఘునాథరెడ్డి, కొమ్ముతోటి సుబ్బయ్య, దుగ్గెంపూడి చెంచయ్య, శ్రీరామ భాస్కర్, దయాల బాల కాశయ్య, తోట వెంకటేశ్వర్లు, కమ్మ వెంకటనారాయణ, కిలారి లక్ష్మీనారాయణ, చెన్నయ్య, విప్పర్ల లక్ష్మీనారాయణ, మంత్రి ప్రసాద్, బసవయ్య, సుబ్బారెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా పక్షపాతి సీఎం జగన్

### - ఎంపీపీ గాయం సావిత్రి రెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక మండలంలో వెలుగు కార్యాలయంలో శుక్రవారం వైయస్సార్ చేయూత నాలుగో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అతిథిగా మండల ప్రెసిడెంట్ గాయం సావిత్రి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ మాట తప్పని మడం



తిప్పని మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళలకు అన్ని రంగాల్లో పెద్దపీట వేశారని మహిళా పక్షపాతిని రాబోయే ఎన్నికల్లో మహిళలు అత్యధికంగా ఓట్లు వేసి గెలిపించాలని అన్నారు. అనంతరం వైయస్సార్ చేయూత నాలుగో విడత కింద మండలంలో 1396మంది లబ్ధిదారులకు 2,61,75,000 రూపాయలు చెక్ పంపిణి చేశారు. అక్క చెల్లెమ్మలకు అన్ని రకాల పథకాలు నేరుగా వారి ఖాతాలోకి వేసింది అన్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ పచ్చ చొక్కాలకి పథకాలు అందిస్తే నేడు మన జగనన్న ప్రభుత్వం పార్టీల కతీతంగా కుల మతాలకతీతంగా పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోను ఒక పవిత్ర గ్రంథంలా భావించి 99శాతం హామీలను ఈ జగనన్న ప్రభుత్వం అమలుపరిచిందనీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బాలరామి రెడ్డి, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసుల రెడ్డి, భవనం కృష్ణా రెడ్డి, మద్ది తిరుపతయ్య, గురుప్రసాద్, బాలాజీ, మండల మహిళా అధ్యక్షులు బేబీ, వైస్ ఎంపీపీ శోభా రాణి, సర్పంచ్ రాజారావు, ఏరువ వెంకటరెడ్డి, వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ శ్యామల యాగం ప్రారంభం

కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని దేకనకొండ కొండపైన వెలసిన శ్రీకొండ సింగరకొండ శ్రీ శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి ఆలయ ప్రాంగణం నందు అంగరంగ వైభవంగా వేద పండితుల నడుమ శాస్త్రయుక్తమైన అత్యంత మహెూత్తరమైన యాగశాలలో శ్రీ రాజశ్యామల యాగం కనులు విందుగా శుక్రవారం నాడు సాగింది. కృతయుగంలో హిరణ్య కసిక్కుని సంహరించిన శ్రీహరి అవతారమైన నరసింహ స్వామి ఇక్కడ దేకనకొండ బయ్యవరం, పెద్దవరం, గ్రామాల కోడలిలో ఉన్న కొండపైన వెలసి ఉన్నారు. శ్రీ శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఐదు సంవత్సరాల నుండి అంచలంచెలుగా గురూజీ



శేష బట్టర్ పంతులు ఆధ్వర్యంలో అభివృద్ధి చెందుతూ ఉంది. అందులో భాగంగా ఈనెల 19వ తారీకు మంగళవారం నాడు స్వామివారి తిరుణాల మహెూత్సవం జరగనుంది. శుక్రవారం జరిగిన యోగానంద లక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో జరిగిన రాజశ్యామల యాగమునకు ప్రముఖులు బూచేపల్లి నందిని హాజరయ్యారు. శ్రీ కొండ సింగరకొండ పై వెలసిన శ్రీ శ్రీ యోగానంద లక్ష్మి నరసింహస్వామి ఇటు నూజెండ్ల మండలం కురిచేడు మండలం దర్శి దొనకొండ మండలాలలో భక్తులు స్వామి వారిని పూజిస్తూ ఉండేవారు. అనుకున్న కార్యములు వెంటనే సిద్ధించేయి. శనీశ్వరుడు అధిపతి అయిన శ్రీశ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారిని వేడుకుంటే వారి కష్టములు వెంటనే తొలగునని అలాగే కోరుకుంటే పిల్లలు కలుగునని ఇక్కడ భక్తుల ప్రధాన విశ్వాసం అందుకే ఎక్కువ మంది ప్రజల పేర్లు నరసింహ సింగరయ్య నరహరి వంటి నరసింహస్వామి పేర్లు ఎక్కువగా ఈ ప్రాంతంలో వినపడుతుంటాయి. శుక్రవారం నుండి మంగళవారం వరకు ఐదు రోజులు రాజస్థాముల యాగం వేద పండితుల మధ్య అత్యంత భక్తి శ్రద్ధలతో శాస్త్ర యుక్తంగా జరుగును కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ వారసత్వ పూజారి గురూజీ శేష బట్టర్ కోరుకుంటున్నారు.

## టిడిపి శ్రేణులు వైసీపీలో చేరిక

### - పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి సురేష్

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వావిలేటి పాడు గ్రామంలో టిడిపి పార్టీ నుంచి వైసీపీలో 16 మంది శుక్రవారం సాయంత్రం సింగరాయకొండ మంత్రి కార్యాలయంలో రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు కొండేపి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త ఆదిమూలపు



సురేష్ బాబు సమక్షంలో వైసీపీ పార్టీలో చేరి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ పదహారు మంది తెలుగుదేశం పార్టీ చెందిన వారిని జగనన్న ప్రభుత్వం వచ్చిన తరువాత చేపట్టిన సంక్షేమ పథకాలు వారికి నచ్చడంతో తెలుగుదేశం పార్టీకి గుడ్ బాయ్ చెప్పి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీర్థం పుచ్చుకున్నారని మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు. ఈ గ్రామంలో తెలుగుదేశం పార్టీ నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రావాల్సిన వారు ఇంకా ఉన్నారని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. పార్టీ కోసం కష్టపడి పని చేస్తాం పార్టీని గెలిపిస్తామంటూ మండల వైసీపీ కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ తెలిపారు.



## ముఖ్య నేతలతో కేపీ నాగార్జున భేటీ

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముండ్లపాడు, కృష్ణంశెట్టిపల్లె గ్రామ పంచాయతీల ముఖ్య నాయకులతో, కార్యకర్తలతో రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో అనుచరించాల్సిన వ్యూహంపై గిద్దలూరు వైసీపీ సమన్వయకర్త కుందూరు నాగార్జున రెడ్డి భేటీ అయ్యారు.

## పట్టణంలో వైకాపా అభ్యర్థి బుర్ర మధుసూధన్ యాదవ్ ప్రచారం

కందుకూరు, మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కందుకూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ తన ప్రచార కార్యక్రమం నుపట్టణంలోని 8వ వార్డు ప్రకాశంకాలనీ నుంచి ప్రారంభించారు. ఈసందర్భంగా బుర్రా దంపతులు స్థానిక ప్రజలను కలిసి వైకాపాను గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.



# 17న 'ప్రజాగళం' కూటమి సభను విజయవంతం చేయండి

**– టిడిపి జిల్లా అధ్యక్షులు నూకసాని బాలాజీ –**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజాగళం పేరుతో చిలకలూరిపేట దగ్గర బొప్పూడిలో నిర్వహిస్తున్న టిడిపి జనసేన బిజెపి నిర్వహిస్తున్న ఉమ్మడి సభను టిడిపి జనసేన బిజెపి నేతలు కార్యకర్తలు సమన్వయంతో విజయవంతం చేయాలని ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ ఒక ప్రకటనలో మూడు పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఈ సభ ద్వారా నరేంద్రమోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ ఒకే వేదికపైకి రానున్నారని, సమరశంఖం పూరించే ఈ సభ ద్వారా సరికొత్త చరిత్ర సృష్టించి దిశానిర్దేశం చేయనున్నారని నూకసాని తెలిపారు. నవ్యాంధ్ర భవిష్యత్‌కు దశ, దిశ చూపే విధంగా ఎన్డీఏ కూటమి సభ దద్దరిల్లాలని నూకసాని అన్నారు. 5 కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంతో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతలు అందరూ ఏకతాటిపైకి వచ్చారని నూకసాని అన్నారు. తమ కూటమి రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించబోతోందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అరాచక ప్రభుత్వాన్ని టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి కూకటివేళ్లతో పెకలించి వేస్తుందన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద ఆదివారం నిర్వహించే భారీ బహిరంగసభ ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్ దశ, దిశ నిర్దేశించబోతోందని తెలిపారు. ప్రధాని మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్ హాజరుకాబోతున్న సభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది ప్రజలు తరలిరానున్న నేపథ్యంలో మైలవరం నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున బహిరంగ సభకు మూడు పార్టీల ముఖ్య నేతలు సమాయత్తం కావాలని డాక్టర్ నూకసాని బాలాజీ పిలుపునిచ్చారు.

## దామచర్లను కలిసిన కండే శ్రీనివాసులు

**మాగుంటతో పాటు టిడిపిలోకి వస్తున్నట్లు ప్రకటన**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌ను పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ కండే శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసన్ రెడ్డి ముఖ్య అనుచరునిగా ఉండి మారుతున్న రాజకీయ పరిణామాలు భాగంగా రానున్న ఎన్నికల్లో ఎంపీ మాగుంటతో కలిసి దామచర్లకు మద్దతుగా ఉంటానని తెలిపారు. వీరితో పాటు సెంట్రల్ స్టీల్ బోర్డు మాజీ సభ్యులు కే పిఎస్ రత్నరాజు, పాలేటి సురేంద్ర, తదితరులు ఉన్నారు.

# పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల ఖర్చుపై అవగాహన పెంచుకోవాలి

**– జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ –**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తాము ఖర్చు చేయబోయే ఎన్నికల ఖర్చు విధి విధానాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్ దినేష్ కుమార్ సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో 6,7,8 ఓటర్ల క్లెయిమ్ ఫారాలకు సంబంధించి సుమారు 4వేల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన తర్వాత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటర్ల జాబితాలో తొలగింపులు సాధ్యపడవని, కేవలం చేర్పులకు మాత్రమే అవకాశం ఉంటుందని ఆ లోపుగా అలాంటి తొలగింపులు ఏవైనా ఉంటే పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులకు వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి క్లియర్ చేయడం జరుచున్నదని తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన తరువాత పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై, నామినేషన్ పత్రాల సమర్పించడం పై అవగాహన కల్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు తాము ఖర్చు చేయబోయే ఎన్నికల ఖర్చు విధి విధానాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే రాజకీయ పార్టీలు వారి అభ్యర్థులు వారి ప్రచారానికి సంబంధించిన సమావేశాలు, ర్యాలీలకు సంబంధించి ఖర్చు పెట్టే వస్తువులు, సామాగ్రి, పరికరాలపై ధరలు నిర్ణయిస్తూ అందుకు సంబంధించిన రేటు కార్డు ప్రతులను రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీలత, వైసీపీ ప్రతినిధి క్రాంతి కుమార్, బిజెపి ప్రతినిధి రాజశేఖర్, టిడిపి ప్రతినిధి స్వరూప్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రసూల్ బాషా, సిపిఎం ప్రతినిధి రఘు, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి సుదర్శన్, ఆర్ అండ్ బిఎస్ఈ దేవదానం, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.







# రాష్ట్రం బాగుండాలంటే టీడీపీ రావాలి

**అభివృద్ధి మొత్తం తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిందే**

**మళ్ళీ గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే తెదేపా అధికారంలోకి రావాలి**

**ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య**

పొన్నలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలంటే తెలుగు దేశం అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డా. డోల శ్రీ బాల వీరంజనేయ స్వామి తెలిపారు. మండలంలోని జడ్ మేకపాడు లో శుక్రవారం జరిగిన పార్టీ చేరికల కార్యక్రమంలో ఆయన దామచర్ల సత్యతో కలిసి హాజరయ్యారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలం లో జరిగిన అభివృద్ధి మొత్తం తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగినవేనని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో జడ్ మేకపాడు తో పాటు 32 గ్రామాల రోడ్లకు నిధులు విడుదల చేస్తే వైసీపీ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. మళ్ళీ గ్రామాల్లో అభివృద్ధి కార్య క్రమాలు జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దామచర్ల సత్య మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు గా నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అదృష్టం దామచర్ల కుటుంబానికి కల్పించిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. దివంగత మంత్రి పెద్దాయన ఆంజనేయులు చూపిన అభివృద్ధి సంక్షేమం నియోజకవర్గ ప్రజలకు చేరువ చేసారన్నారు. తెలుగు దేశం పార్టీ చేసిన అభివృద్ధి చూసి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తెలుగుదేశంపార్టీలోకి రావడం సంతోషంగా ఉందన్నారు. మేకపాడు గ్రామంలో తెలుగుయువత నాయకులు కాటూరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామనికి చెందిన మాజీ సర్పంచ్ కాటూరి వెంకటేశ్వర్లు, ప్రస్తుత ఉప సర్పంచ్ పాపినేని ప్రసాద్, కాటూరి సుబ్బారావు, కాటూరి లక్ష్మీ నారాయణ, కాటూరి వెంకటేశ్వర్లు, కాటూరి గురవయ్య, కాటూరి ప్రసాద్, కాటూరి మాల్యాద్రితో పాటు 15 కుటుంబాలకు చెందిన వారు వైసీపీ నుండి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే స్వామి, సత్య పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ముందుగా గ్రామంలో సత్య, స్వామి కి భారీ ఎత్తున స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు భేరి పుల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ అధ్యక్షులు మండవ ప్రసాద్, సీనియర్ నాయకులు కర్ణా కోటిరెడ్డి, పిల్లి వెంకట నారాయణరెడ్డి, సన్నమూరి నరసింహారావు, కాటూరి మాధవరావు, ఉన్నం బసవయ్య, తోపాటు పలు గ్రామాల టీడీపీ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమం

**ఆనికాళ్ళపల్లెలో వైసీపి నుండి టిడిపిలో చేరిన 22 కుటుంబాలు**

**కండువాలు వేసి ఆహ్వానించిన డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి**



సీ.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం అమలవుతుందని ప్రతిఒక్కరూ టిడిపికి అండగా నిలబడి ఎమ్మెల్యేగా ఆశీర్వదించి గెలిపించాలని కనిగిరి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఆనికాళ్ళపల్లె పంచాయతీలో వైసీపీకి చెందిన సుమారు 22కుటుంబాలు గ్రామానికి చెందిన మూరం జనార్ధనరెడ్డి, యడవల్లి నారాయణరెడ్డి, కామిరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య నాయకత్వంలో డాక్టర్ ఉగ్ర సమక్షంలో తెలుగుదేశంలో చేరారు. ఈసందర్భంగా ఉగ్ర పార్టీలో చేరిన వారందరికీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించి టీడీపీ అభి వృద్ధి గెలుపుకోసం పనిచేసి భారీఆధిక్యత సాధించాలని సూచించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరినవారికి ప్రత్యేక అభినందన కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఆరాచకాలు అవినీతి దోపిడీ కక్ష సాధింపు కుట్ర పూరితంగా వ్యవహరించడం రాష్ట్రాభి వృద్ధిని విస్మరించి ప్రజాసమస్యలు గాలికొదిలేసి ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తూ ప్రశ్నించినవారిపై అక్రమకేసులు బనాయించి విధ్వంసానికి తెరదీసి ఇసుక లిక్కర్ భూములు గనులు మాఫియాతో కోట్లాదిరూపాయలు అక్రమంగా వైసిపి పెద్దలు శ్రేణులు సంపాదిస్తున్నారని సామాన్యులకు ఆర్థికభారం పడేవిధంగా నిత్యావసరగ్యాస్ ఆర్టీసీ విద్యుత్ చార్జీలను పెంచినట్లు రాష్ట్రంలో టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారం సాధిస్తే అభివృద్ధి సంక్షేమకార్యక్రమాలు సాధ్యమని అదేవిధంగా కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన నిమ్స్,ట్రిపుల్ ఐటి, వెలుగొండ, రైల్వేలైన్, ఇంటింటికి కుళాయి పథకాలు సాధించవచ్చని ప్రజలు టిడిపికి సహకరించి ఆశీర్వదించి అండగానిలిచి ఎమ్మెల్యేగా నన్ను గెలిపించి పాలకుడుగా కాకుండా ప్రజాసేవకుడుగా సేవలు అందిస్తానని రామరాజ్య స్థాపన కృషి చేయాలని అన్నారు. అనంతరం డాక్టర్ ఉగ్రను పలువురు ప్రముఖులను సన్మానించారు.వైసీపి నుండి టిడిపిలో చేరినవారిలో యడవల్లి నారాయణరెడ్డి, మూరం జనార్ధనరెడ్డి, కామిరెడ్డి శ్రీనివాసులురెడ్డి, కత్తులపల్లి రమణారెడ్డి, సిహెచ్.శివరామిరెడ్డి, బాల గోవిందరెడ్డి, వరదరెడ్డి శ్రీను, మునగల వెంకట్రామిరెడ్డి, కె.చిన్నపరెడ్డి, బాలకృష్ణారెడ్డి, వినోద్, కె.రవీంద్రారెడ్డి, పవన్ కుమార్‌రెడ్డి, యం.శ్రీనివాసులు, మేకాసురేష్, పిన్నికచర్ల నారాయణ, యం.సుబ్బారెడ్డి, టి.సి.మాల కొండయ్య, యం.తిరుపతిరెడ్డి, యం.నారాయణరెడ్డి,ఎ. తిరపతయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో



డాక్టర్ ఉగ్ర, విశ్రాంత ప్రభుత్వ అధికారి పి.బాబురావు, కేటీఆర్ విద్యాసంస్థల అధినేత కె.తిరుపతిరెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి యన్.సి. మాలకొండయ్య, ఎస్సీసెల్ కార్యదర్శి డి.మల్లికార్జున, తెలుగుయువత చెరుకుపల్లె వెంకటరెడ్డి, చెర్లోపల్లి సర్పంచ్ కామనబోయిన వెంకటస్వామి,నాయకులు చెరుకుపల్లె తిరుపతిరెడ్డి, జి.వి.రామరాజు, బత్తుల వెంకటాద్రి, తోట చిన్న, పి.నరసయ్య, బోయేళ్ళ నారాయణరెడ్డి, పాలకొల్లు వెంకటరెడ్డి, డాక్టర్ షేక్ అక్బర్, డాక్టర్ రసూల్, యం.వెంకటేశ్వరరెడ్డి, చెరుకుపల్లె నారాయణరెడ్డి, రహిమాన్, టి.మాధవ, యం.నరసింహారాజు, పోకల మాల్యాద్రి, డి.తిరపతయ్య, మిల్లు శ్రీను, చావా సుబ్బయ్య, రేనాటి వెంకటేశ్వర్లు, దొర తిరపతయ్య, కె.వెంకటకొండయ్య, యేసు, పి.నారాయణరావు, కత్తులపల్లి రాధయ్య,పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

# టిడిపి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం





పొదిలి, మేజర్ న్యూస్ : టిడిపి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి తనయుడు కందుల విగ్నేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం రాజుపాలెం గ్రామంలో ఆయన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్ని విధాల సర్వనాశనం చేశారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు వస్తేనే ప్రజలకు భవిష్యత్తు గ్యారెంటీ ఉంటుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తన తండ్రి కందులు నారాయణరెడ్డిని ప్రజలు ఆశీర్వదిస్తే మండలాన్ని అభివృద్ధి చేసి చూపిస్తారని చెప్పారు. మరోసారి వైసీపీ అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందని ఆరోపించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమానికి వచ్చిన కందుల విఘ్నేష్ రెడ్డి కి ప్రజలు నీరాజనాలు పలికారు. మహిళలు తిలకం దిద్ది,హారతులు పట్టారు. తొలుత కందుల విగ్నేష్ రెడ్డికి పలువురు టిడిపి నాయకులు పూలమాలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కాటూరి పెద్దబాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిడిపి రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద,టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ , మండల కన్వీనర్ మీగడ ఓబులరెడ్డి, పట్టణ కన్వీనర్ ముల్లా ఖుద్దూస్,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్, మాజీ సర్పంచ్ లు కాటూరి చినబాబు,స్వర్ణగీత, మాజీ శివాలయం చైర్మన్ సామంతపుడి నాగేశ్వరరావు ,జిల్లా కార్యదర్శి ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ గౌస్ బాష, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శీను, మండల యూత్ అధ్యక్షులు పోపూరి నరేష్ బాబు, మాజీ ఎంపీటీసీలు సయ్యద్ ఇమామ్ సాహెబ్ , గాలి ముట్టి నరసింహారావు,రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఎస్ఎం బాష, జిల్లా లీగల్ సెల్ అధికార ప్రతినిధి షేక్ షబ్బీర్ మహిళా, మహిళ నాయకురాలు సోమిశెట్టి శ్రీదేవి,మైనార్టీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి షేక్ యాసిన్, మైనార్టీ నాయకులు మహిళా నాయకులు షేక్ షహనాజ్ బేగం, షేక్ మెహరున్నీసాబేగం,మాజీ టిఎన్ఎస్ఎఫ్ నాయకులు షేక్ షబ్బీర్,మాజీ వార్డు సభ్యులు జ్యోతి మల్లికార్జున, షేక్ షాహిద్, వీరిశెట్టి సురేష్,మైనార్టీ నాయకులు ఖల్నాయక్,షేక్ మౌలాలి,పంచాయతీ జిలానీ,ముల్లా బుచ్చిబాబు,ముల్లా రబ్బానీ, దివ్వెల మురళి, రోల్ల శీను, మావిళ్ళపల్లి వెంకటేశ్వర్లు ఎంపి, షేక్ కాలేషా , డి మురళి తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధాశ్రమంలో పేద గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయి పేట పంచాయతీ పరిధిలోని నీలకంఠపురం అనాధ వృద్ధ శరణాలయంలో శుక్రవారం పేద గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 2021 సెప్టెంబర్ నుండి ప్రతి నెల మూడో శుక్రవారం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. సుమారు



25 మంది పేద గర్భిణీ స్త్రీలకు 500 రూపాయలు విలువ చేసే పౌష్టికాహార కిట్టును ఇవ్వడం జరిగింది. ఈరోజు చీరాల రూరల్ సీఐ (దాతలు) నిమ్మగడ్డ సత్యనారాయణ చేతుల మీదుగా అందించడం జరిగింది. తదుపరిఆశ్రమంలో జరిగే కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అనాధ వృద్ధులను హక్కున చేర్చుకొని ఆదరిస్తున్న ఆశ్రమ కమిటీ వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. పందిళ్ళపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అసిస్టెంట్ సివిల్ డాక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న జయ కుమార్ గర్భిణీ సమయంలో మహిళలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. విద్యుత్ శాఖలో సూపరిండెంట్ ఇంజనీర్( రిటైడ్ ) బాలసుబ్రహ్మణ్యం ఈ కార్యక్రమంలో పాల్గొని లక్ష రూపాయలు ఆశ్రమానికి విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకులు, కన్వీనర్ సత్రం మల్లేశ్వర రావు, అధ్యక్షులు గుత్తి విశ్వేశ్వర రావు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## కొత్తపేటలో తృణ ధాన్యాలతో పౌష్టికాహారం

వేటపాలెం, మేజర్‌న్యూస్: పోషణ పక్వాడ కార్యక్రమంలో బాగంగా బుధవారం వేటపాలెం మండలం లోని కొత్తపేట సెక్టార్‌లో వివేకానంద నగర్ అంగన్వాడీ సెంటర్ నందు కార్యక్రమంను నిర్వహించటం జరుగుతుంది. దీనిలో భాగంగా తృణ ధాన్యాలతో తల్లులకు వంటలను తయారుచేసి చూపించటం జరిగింది. తృణ ధాన్యాలతో తయారు చేసిన వంటలతో ప్రదర్శనను ఏర్పాటు చేయటం జరిగింది. తల్లులకు వంటల పోటీలను నిర్వహించటం జరిగింది. గర్భవతులు, బాలింతలు, 6 నెలల - 3 సం పిల్లల గృహాలను సందర్శించి వారికి 1000 రోజుల సంరక్షణపై, తృణ ధాన్యాలపై అవగాహనా కల్పించి చివరగా ర్యాలీతో ముగించారు.

## రెండవ రోజు కృషి సఖిలకు శిక్షణ

వేటపాలెం, మేజర్‌న్యూస్: ఏపీసీఎన్ఎఫ్, సెర్ప్ సంయుక్తంగా కృషి సఖి 5 రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. దీనిలో భాగంగా చీరాల డివిజన్‌లోని చినగంజాం, చీరాల, వేటపాలెం మండలాల నుండి ఎంపిక కాబడిన కృషిసఖిలకు వేటపాలెంలో 3 రోజులు ఫీల్డ్ స్థాయి శిక్షణ



నిర్వహించడం జరుగుతుంది. రెండవ రోజు ఏ గ్రేడ్ మోడల్‌లో పంటలు వేయడం,అలాగే 365 రోజులు కిచెన్ గార్డెన్స్ వేయడం, ఎటిఎం మోడల్‌లో కూరగాయలు, ఆకుకూరలు వేసుకోవడంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల వ్యవసాయ అధికారి కాశీ విశ్వనాథ్, మండల ఏపీఎం శ్రీనివాసరావు, చీరాల డివిజన్ ఏపీ ట్రైనర్ భారతి, యూనిట్ ఇంఛార్జిలు, ఐసిఆర్పిలు, కృషిసఖీలు హాజరయ్యారు.

## పక్వాడలో గర్భిణులకు, బాలింతలకు అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేటపాలెం ప్రాజెక్ట్ నందు గల వేటపాలెం సెక్టార్‌లోని వేటపాలెం -1 అంగన్వాడీ సెంటర్ నందు జరిగిన పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా 0నుండి 6 సంవత్సరం



పిల్లలకు ఎత్తులు, బరువులు తీసి లోప పోషణకు గురైన పిల్లల తల్లులకు అవగాహన కల్పించటం జరిగింది. రక్త హీనతతో వున్న గర్భవతులకు, బాలింతలకుతీసుకోవలసిన పౌష్టికాహారం గురుంచి అవగాహన కల్పించటం జరిగింది. 6 నెలలు నిండిన పిల్లలకు తల్లి పాలతో పాటు తప్పనిసరిగా అనుబంధ పోషకాహారం అందించాలని చెప్పటం జరిగింది. తదుపరి అంగన్వాడి సెంటర్ లో 6నెలలు నిండిన పిల్లలకు ఇచ్చే పౌష్టికాహారం బాలామృతంతో వివిధ రకాల వంటలను తయారు చేసి తల్లులకు చూపించటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ యం.సుచిత్ర, సూపర్‌వైజర్ ఎస్.పుష్పవల్లి, కార్యకర్త భార్గవి, తల్లుల్లు పాల్గొన్నారు.



## వైకాపా నూతనకార్యాలయంలో బుర్రా దంపతులపూజలు

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోనీ పామూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన వైఎస్ఆర్సిపి కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో నియోజవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్యే బుర్ర మధుసూదన్ యాదవ్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిటిడి నుంచి వచ్చిన వేద పండితుల ఆధ్వర్యంలో జరిగిన పలు హెూమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని కార్యాలయంలోకి లాంఛనంగా అడుగుపెట్టారు. కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలువురు పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీకి టిఆర్ఆర్ అధ్యాపకుడు ఎంపిక

కందుకూరు, మేజర్‌న్యూస్: తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీలో అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టుకు టిఆర్ఆర్ కళాశాల ఎకనామిక్స్ అధ్యాపకుడు, డాక్టర్ శంకర్ రావు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ రవికుమార్ తెలిపారు. టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న డాక్టర్ చీరాల శంకర్ రావుకు తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ, తిరువారూర్ నందు ఎకనామిక్స్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ పోస్టు లభించింది. 2018 లో కళాశాలలో అధ్యాపకుడిగా చేరిన డాక్టర్ శంకర్ రావు హైదరాబాదు, సెంట్రల్ యూనివర్సిటీలో



ఎకనామిక్స్ నందు పీ.జీ.డిగ్రీని, జవహర్ లాల్ యూని వర్శిటీ, న్యూఢిల్లీ నందు యం.ఫిల్. మరియు పీ.హెడ్.డీ పట్టాలను పొందారు. కళాశాలలో మంచి అధ్యాపకునిగా పేరు తెచ్చుకొన్న శంకర్ రావు, రాష్ట్రంలో బీ. ఏ. అర్థశాస్త్రం లో సిలబస్ రూపకల్పన, టెక్స్ట్ బుక్ రచనలు, జాతీయ అంతర్జాతీయ జర్నల్స్ నందు ఆనేక ప్రచురణలు, వార్తా పత్రికలలో పలు వ్యాసాలు, కళాశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో పలు వీడియోల రూప కల్పన, అధ్యాకులకు సబ్జెక్ట్ లో శిక్షణ , యన్ యస్ యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గా పలు బాధ్యతలను నిర్వహించారు. చిన్న వయసులో ప్రతిష్టాత్మకమైన సెంట్రల్ యూనివర్సిటీలో అసోసియేట్ ప్రొఫెసర్ గా నియమితులు కావడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, కమిషనరేట్ అధికారులు మరియు విద్యార్థినీ విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

## జామాయిల్ దగ్ధం

కందుకూరు, మేజర్‌న్యూస్: పట్టణ పరిధిలోని దూబగుంట గ్రామ నివాసి పల్నాటి చెన్నయ్య కు చెందిన 2-06 సెంట్లు పొలంలోఉన్న జామాయిల్ ను గుర్తుతెలియని వ్యక్తులు పొలములో రెండుచోట్ల నిప్పు పెట్టటం వలన జామాయిల్ తోట మొత్తం కాలిపోయింది. వెంటనే ఫైర్ స్టేషన్ కు ఫోన్ చేసి మంటలు ఆర్పించారు. ఈ



సంఘటనలో సుమారు 4 లక్షల ఆస్థినష్ట జరిగిందని బాధితుడు పేర్కొన్నాడు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## 50 బాటిల్ల అక్రమముద్యం పట్టివేత

పొదిలి రూరల్ మేజర్ న్యూస్ : మర్రిపూడి అడ్డరోడ్డు వద్ద గల ఒక హెూటల్ నందు శుక్రవారం మద్యం విక్రయిస్తున్నారని సమాచారం మేరకు గుంటి రమణమ్మ వద్ద 50 క్వాటర్ బాటిల్స్ స్వాధీనం చేసుకొని ఆమెపై ఎస్సై జి కోటయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు సచివాలయం నూతన భవనం ప్రారంభోత్సవం



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన జరుగుమల్లిలో సచివాలయ నూతన భవనం రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గ వైసిపి సమన్వకర్త ఆదిమూలపు సురేష్ బాబు చేతుల మీదుగా ఈ భవన నిర్మాణం ప్రారంభిస్తున్నట్లు మండల వైసిపి కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్ పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకు నుంచి ఈ భవనం నిర్మాణం ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైసిపి నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## ఫ్లాగ్ మార్చ్ చేస్తున్న సెంట్రల్ ఆర్మడ్ పోలీసు సిబ్బంది



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బాపట్ల జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ వకుల్ జిందాల్ ఆదేశానుసారం మండలంలోని భట్టిప్రోలు,పల్లికోన గ్రామాలలో సెంట్రల్ ఆర్మడ్ సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ చేయడం జరిగిందని భట్టిప్రోలు ఎస్ ఐ.కాసుల శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపల్లె డిఎస్పి టి.మురళీకృష్ణ, వేమూరు సిఐ పి.రామకృష్ణ ల సూచనల మేర ఫ్లాగ్ మార్చ్ జరిగినట్లు ఆయన తెలిపారు. భట్టిప్రోలు,పల్లికోన పురవీధులలో సెంట్రల్ పోలీసులు మరియు భట్టిప్రోలు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారని ఎస్సై తెలిపారు .

## ఫ్రైడేలో భాగస్వామ్యులై నిరంతరం పాటించాలి



కనిగిరి, మేజర్‌న్యూస్: దోమలు వ్యాప్తి చెందకుండా నిరోధించేందుకు ఇంటి ంటికి వెళ్లి ఫ్రైడే కార్యక్ర మాన్ని నిరంతరం పాటిం చాల్సిన ప్రాముఖ్యత ఉంద´ని కనిగిరి మలేరియా సబ్ యూనిట్ అధికారి రామం జనేయులు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 7వ వార్డు కొత్తూరులో సచివాలయం ఆరోగ్య సిబ్బంది చేపట్టిన ఫ్రైడే కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు పాల్గొని, పలు గృహాలను సందర్శించి గృహంలోని వారికి దోమలు వ్యాప్తి చెందకుండా ఉండుటకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మురికి నీరు నిల్వ ఉన్న కూలర్స్‌లల్లో తొట్లల్లో పాతబడిపోయిన టైర్లలో మురుకు నీరు నిల్వ లేకుండా చూడాలని ప్రజలకు తెలియజేశారు. మురికి నీరు నిల్వ ఉండడం వల్ల దోమలు వ్యాప్తి చెంది అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. మురికి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో లార్వా వృద్ధి చెందుతాయని ఆ ప్రాంతాల ఆయిల్ బాల్స్‌ను ఆశాకార్య కర్తలచే వేయించారు. కనుక ప్రతి ఒక్కరూ దోమ తెరల మెస్సులు వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రెటరీ ఉమా, ఆశా వర్కర్లు మరియమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రను గెలిపిస్తే ఊరు బాగుపడుతుంది



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవనం పంచాయితీలో మంగమ్మ పల్లి పాపిరెడ్డిపల్లి ఎస్సీ కాలనీలో తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకుల కార్యకర్తల ఆధ్వర్యంలో తెలుగు దేశం జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని జెండాను ఆవిష్కరించటం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించి మన చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని ఉగ్ర గెలిస్తే ఊరు బాగుపడుతుందని అన్నారు. తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి జగన్ రెడ్డి గుండెల్లో దడ పుట్టిస్తుందని అన్నారు. అలాగే మన కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి ఉగ్ర నరసింహ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం నాయకులు దేవి రెడ్డి రఘునాథ కాశిరెడ్డి, ఉడుముల వెంకట సుబ్బారెడ్డి, గాయం రామిరెడ్డి, కందుల వెంకట సుబ్బారెడ్డి చీకటి వెంకటసుబ్బయ్య, మాలపాటి తిరుపతిరెడ్డి, కూరాకు బాల నారాయణ, పగడాల శ్రీరాములు రెడ్డి, వేలూరి వెంకటరెడ్డి, మారం రెడ్డి వెంకటరెడ్డి, మోడీ శ్రీనువాసులు, జంగిటి రమణయ్య, గిద్ద గరటయ్య, ఊస వెంకటేశ్వర్లు, గనికే బ్రహ్మానాయుడు, గాయం కాశిరెడ్డి, సైకం వెంకటేశ్వర్లు, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, వెలనాటి చిన్నకోటయ్య, బలరాం, కత్తి తిరుపాలు, ఆలా బసవయ్య, పెంచికల రామకృష్ణ, ఆకుపాటి శ్రీనివాసులు, డీలర్ వెంకటేశ్వర్లు, మంగంపల్లి, పాపిరెడ్డిపల్లి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పది విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు నందలి తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలో స్థానిక కుబేర వనిత క్లబ్ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు.శుక్రవారం కుబేర వనిత క్లబ్ అధ్యక్షురాలు కోట నాగ జయలలిత,సెక్రటరీ తూనుగుంట్ల బేబీ రాణి,ట్రెజరర్ మద్దుల లక్ష్మీ ప్రియ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు జామెంట్రీ బాక్స్,నోట్ బుక్స్ అందజేశారు.ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు పరీక్షల పట్ల అవగాహన కలిగి ఉండాలని పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయులు చందులూరి రామకోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి పరీక్ష సమయంలో సమయాన్ని వృధా చేయకుండా మంచి హ్యాండ్ రైటింగ్ తో చూడడానికి బాగుండే విధంగా రాయాలని,పరీక్షలు దగ్గర పడుతున్నందున మరి కాస్త కష్టపడి చదవాలని తెలిపారు.ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణులై భవిష్యత్తుకు బంగారు బాట వేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చెన్నా వెంకట ఉమామహేశ్వరరావు,రామకోటేశ్వర మ్మ,సుబ్బారావు,బెల్లంకొండ శ్రీనివాసరావు,తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటు వేయటం మీ వంతు అభివృద్ధి చేయటం నా వంతు

**మంత్రి ఆదిమూలపు సురేష్**



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: దగ్గర పడే సమయం ఆసన్నమైనది. అందులో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని జరిగుమల్లి పంచాయతీ పరిధిలో ఉన్న పంగులూరి వారి పాలెం గ్రామంలో ఆ గ్రామ వైసిపి సీనియర్ నాయకుడు పిన్నిక శీను వాసులతో కలిసి ఆ గ్రామంలో వాళ్ళు పలు రోడ్లను పలు వీధుల్లో ఉన్న రోడ్లను పరిశీలించారు. ఈ గ్రామంలో రోడ్లు లేకపోవడంతో ఈ విషయాన్ని ఆ గ్రామ వైసిపి నాయకుడు మంత్రి దృష్టికి తీసుకుని వెళ్లారు స్పందించిన మంత్రి మాట్లాడుతూ ఓట్లు వేయించడం మీ వంతు గ్రామాలను అభివృద్ధి బాటలో నడిపించడం నా వంతు అంటూ ఆప్యాయంగా రాష్ట్ర పట్టణ అభివృద్ధి శాఖ మంత్రి కొండేపి నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ బాబు పేర్కొన్నారు. అందులో భాగంగా ఆ గ్రామంలో పొగాకు కూలీలతో కాసేపు ముచ్చటించారు. అయితే పొగాకు ఆకును మంత్రిచే అల్లించారు మీకు కూలి ఎంత అని వారిని అడిగి తెలుసుకున్నారు. మేము పక్క జిల్లాల నుంచి పనుల నిమిత్తం కొరకు బతుకుతెరువు కోసం రావడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు కన్వీనర్ బత్తిన మదన్ మనోహర్, మండల జేఏసీ కన్వీనర్ టి.రామచంద్రయ్య, మండల ఉపాధ్యక్షులు డి.అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు కే.ప్రశాంత్ రెడ్డి, మాజీ సర్పంచ్ హరిబాబు, నందనవనం సొసైటీ అధ్యక్షులు కే.మధుసూదన్, జరుగుమల్లి సర్పంచ్ కే.పున్నారావు పాల్గొన్నారు.

# వ్యవసాయ అధికారి వరి పంట కోత ప్రయోగం



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పుల్లరిపాలెం గ్రామ పంచాయతీ బచ్చులవారిపాలెం గ్రామంలో వరి పంట కోత ప్రయోగాలు చేయడం జరిగింది. ఎంపిక చేసిన సర్వే నంబర్‌లో 5/5 ప్లాట్ గా తీసుకొని చేసిన ఈ ప్రయోగంలో మొదటి ప్రయోగంలో 4.350 కిలోగ్రాములుగా, రెండవ ప్రయోగంలో 4.60 కిలోగ్రాములుగా పంట దిగుబడి వచ్చినది. అదే విధం గా రబీ 2023-24కి సంబంధించిన ఫీజికల్ అక్నలెడ్జిమెంట్స్ స్లిప్స్‌ను పాపాయపాలెం గ్రామంలో రైతులకు అందజేసి రైతులందరు తప్పనిసారిగా గ్రామ వ్యవసాయ సహాయకుల దగ్గర నుండి ఈ స్లిప్పులు పొందాలని తెలియజేశారు. అదే విధంగా ఫీజికల్ అక్నలెడ్జిమెంట్స్ ను విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్లుఅందరు ప్రింట్ తీసి రైతులకు ఈరోజు సాయంత్రం లోపు అందించి ఈ ప్రక్రియను పూర్తి చేయమని ఆదేసించారు. అదే విధంగా శుక్రవారం పాపాయపాలెం పాలెం గ్రామపంచాయితీలో 2వ విడత జగ నన్న ఆరోగ్యం సురక్షా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 170 మంది పేషెంట్ల వారి ఆరోగ్య సమస్యలను డాక్టర్లు దగ్గర చూపించుకొని మందులు పొందారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, సచివాలయ సిబ్బం ది, వైద్య సిబ్బంది, ప్రత్యేక అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ పాల్గొన్నారు.

## సైడ్ కాలువ నిర్మాణ పనులు పరిశీలన



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వావిలేటిపాడు గ్రామంలో ఎస్సీ కాలనీలో నిర్మిస్తున్న సైడ్ కాలువ నిర్మాణ పనులను పంచాయతీరాజ్ జై శ్రీహరి ఆధ్వర్యంలో ఈ పనులను పరిశీలించారు. ఈ పనులను వేగవంతం చేపట్టాలని కాంట్రాక్టర్కు సూచించారు అయితే సిమెంట్ రోడ్డు ఇరువైపులా సైడ్ కాలువ నిర్మించడం వల్ల ఇళ్ల నుంచి వచ్చే మురుగునీరు రోడ్డు మీదకు చేరకుండా ఉండేందుకే ఈ సైడు కాలువ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఇంజనీరింగ్ అసిస్టెంట్ షేక్ షరీఫ్ పేర్కొన్నారు. ఈ కాలువ నిర్మాణంలో పనుల విషయాల్లో నాణ్యత లోపించకుండా నాణ్యమైన మెటీరియల్తో పనులు చేపట్టాలని నాసిరిక మెటీరియర్‌తో పనులు చేపట్టకూడదని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ పనులు వీలైనంత త్వరలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు తెలిపారు.

## గృహప్రవేశం, ఇఫ్తార్ విందులో వేగేశన నరేంద్ర వర్మ



చందోలు, మేజర్‌న్యూస్: పిట్టలవాని పాలెం మండలం, చందోలు గ్రామానికి చెందిన అబ్దుల్ రహీమ్, ఎండి ఇబ్రహీం నూతన గృహప్రవేశం, ఇఫ్తార్ విందు కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈకార్యక్ర మంలో తెలుగు దేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మైనారిటీల సంక్షేమానికి వైసీపీ ప్రభుత్వం ప్రాధాన్యత: షేక్ బుజ్జి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి నాయకత్వంలోని వైసిపి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చి తగిన గుర్తింపు ఇచ్చినట్లు రానున్న ఎన్నికల్లో మైనారిటీ సోదరులు వైసిపికి సహకరించి అండగా నిలవాలని వైసిపి మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి(సర్పంచ్)అన్నారు. శుక్రవారం మండలంలోని సి.నాగులవరం గ్రామంలోని ముస్లిం మైనారిటీ నాయకులను కుటుంబ సభ్యులను కలిసి అన్నిరంగాల్లో మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డికి ముస్లిం మైనారిటీ సోదరులు ప్రతిఒక్కరూ ఋణపడి ఉండాలని అందులో భాగంగా రానున్న ఎన్నికల్లో ప్రతి ముస్లిం మైనారిటీ సోదరుడు వైసిపికి అండగా నిలబడి ఓట్లువేసి గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో బుజ్జి, ఆంజనేయస్వామి ట్రస్టుబోర్డు చైర్మన్ యం.మొరార్జీ, పలువురు ముస్లిం మైనారిటీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లుకు ఆర్థిక సాయం అందజేసిన బూచేపల్లి



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని బొప్పూడి వారిపాలెం గ్రామంలో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదంలో గొర్రెలు కోల్పోయిన కొనికి వెంకటేశ్వర్లుకు దర్శి నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి రూ.60 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ప్రమాదం జరిగిన విషయంపై వారితో మాట్లాడి తెలుసుకున్నారు. వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందజేస్తామని బూచేపల్లి శివప్రసాద్రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మాజీ కన్వీనర్ సూది దేవర అంజయ్య బీసీ కాలనీకి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకులు సమావేశం



ముండ్లమూరు, మేజర్‌న్యూస్: పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలంలోని బొప్పిడిలో ఈ నెల 17న భారీ బహిరంగ సభ జరగనుంది. అందులో భాగంగా ముండ్లమూరు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో చిల కలూ రిపేట సభకు గ్రామం నుండి అధిక సంఖ్యలో తరలి వెల్లేందుకు చర్చించుకున్నారు. గ్రామం నుండి సుమారు ఐదు బస్సుల్లో తరలి వెళ్లే విధంగా అన్ని వర్గాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు సోమే పల్లి శ్రీనివాసరావు, మాజీ సర్పం చ్ బేతపూడి బ్రహ్మేశ్వర రావు, నాయకులు వీరపనేని రంగ, గుంటుపల్లి రంగనాయకులు బేతపూడి రామా రావు, మేదరమెట్ల అచ్చయ్య, వీరపనేని నాగమల్లి, మేదరమెట్ల వీరనారాయణ గోపనబోయిన శ్రీనివాసరావు, తాతపూడి తెల్లయ్య, బేతపూడి రాధాకృష్ణ, వీరపునేని పవన్, గోపన బోయిన తిరుపతిరావు, రాసగిరి అంకారావు, సంతా పరపు రాంబాబు, నంబూరి దానియేలు, తాతపూడి పెద్ద రోశయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి: గొట్టిపాటి



బల్లికురవ, మేజర్‌న్యూస్: ఈ నెల 17వ తేదీన చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వేదికగా నిర్వహించే భారీబహిరంగసభ ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తుకు దశ, దిశ నిర్దేశించబోతోందని నభూతో నభవిష్యత్ అనేవిధంగా బొప్పూడిలో నిర్వహించ బోయే సభను జయప్రదం చేయాలని టిడిపి పార్టీ శ్రేణులకు అద్దంకి నియోజకవర్గం శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ కోరారు. శుక్రవారం బల్లికురవ మండల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో సంతమాగులూరు, బల్లికురవ మండలాల తెలుగుదేశం పార్టీ శ్రేణులతో గొట్టిపాటి రవికుమార్ సన్నాహక సమావేశం నిర్వహించారు. 5 కోట్ల మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేలక్ష్యంతో ఏకతా టి పైకి వచ్చిన తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి రాష్ట్ర రాజకీయాల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖించబో తోం దన్నారు. ఈ కార్యక్రమంలో సంతమాగులూరు బల్లి కురవ, మండలాల తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# సైకో జగన్ పాలనకు చరమగీతం పాడుదాం

- అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్
- రాష్ట్ర భవిష్యత్తు కోసం మూడు పార్టీల కలయిక
- ప్రజాగళం సభను జయప్రదం చేయండి





పంగులూరు, మేజర్ న్యూస్: ముప్పవరంలోని మండల తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు కొరిశపాడు, పంగులూరు మండలాల తెలుగుదేశం పార్టీ శ్రేణులతో శుక్రవారం అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈనెల 17వ తేదీన పల్నాడు జిల్లా, చిలకలూరిపేట నియోజకవర్గం, బొప్పూడి లో టిడిపి, బిజెపి, జనసేన ఆధ్వర్యంలో జరుగుతున్న ఉమ్మడి "ప్రజాగళం" సభకి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సానుభూతిపరులు అందరూ నియోజకవర్గం నలుమూలల నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ టిడిపి-బిజెపి-జనసేనపార్టీల కలయిక రాష్ట్ర భవిష్యత్తు కోసం అన్నారు,వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి పాలనకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు చమరగీతం పాడబోతున్నారన్నారని అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన రెడ్డి అరాచక పరిపాలనను అంతమొందింపజేసి ఆంధ్ర రాష్ట్ర ఐదు కోట్ల ప్రజల ఆశలు ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంతో ఏకతాటిపైకి వచ్చిన తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి రాష్ట్ర రాజకీయాలలో సరికొత్త అధ్యాయన్ని లిఖించబోతుందని స్పష్టం చేశారు. ఈనెల 17వ తేదీన చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వేదికగా నిర్వహించబోయే భారీ బహిరంగ సభ ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తుకు దశ, దిశా నిర్దేశించపోబోతున్నదని ఈ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హాజరై రాబోయే శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఉమ్మడి శంఖారావం పూరించనున్నారని ఈ సమావేశానికి అద్దంకి నియోజకవర్గం నలుమూలల నుంచి అత్యధికముగా తెలుగుదేశంపార్టీ, జనసేన, బిజెపి కార్యకర్తలు, నాయకులు హాజరై సభను జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. ఏ.బి.పి - సిఓటర్ న్యూస్ 18 మెగా ఒపీనియన్ పోల్ సర్వే ఫలితాలు చూసి తాడేపల్లి ప్యాలెస్ లో వణుకు మొదలైంది అన్నారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమికి ప్రజలు పట్టం కట్టనున్నట్లు జాతీయ మీడియా సంస్థలు అంచనా వేశాయన్నారు.జగన్మోహన్ రెడ్డి గద్దె దిగే రోజు దగ్గరలోనే ఉందని ప్రజలు కూటమికి మద్దతుగా నిలుస్తున్నారని స్పష్టం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు రావూరి రమేష్ , కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, కర్రీ వెంకట సుబ్బారావు, బాలిన రామ సుబ్బారావు, పార్టీ అనుబంధ విభాగాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికలలో వైకాపా జెండా ఎగరవేసి జగన్‌ను మరలా ముఖ్యమంత్రిగా చేసుకుందాం

### - ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి వెల్లడి



మార్కాపురం,మేజర్‌న్యూస్: గ్రామాలలో వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు కలిసి కట్టుగా త్వరలో జరగనున్న ఎన్నికలలో పని చేసే వైయస్సార్ పార్టీ జెండా ఎగరవే యాలని ఏపీఐఐసి చైర్మన్, ప్రకాశం జిల్లా వైఎస్ ఆర్సీపీ అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని , పెద్ద యాచవరం,, మొద్దుల పల్లి గ్రామాల్లో శుక్రవారం పాల్గొని ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జంకె వెంకట రెడ్డి మాట్లాడుతూ ఆంధ్ర ముద్దుబిడ్డ జగన్మోహన్ రెడ్డి అని ఆయన్ను 2024 లో మనమంతా కలిసికట్టుగా పనిచేసి ముఖ్యమంత్రి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాజు బాగుంటే రాజ్యం బాగుంటుందని చెప్పారు. పశ్చిమ ప్రకాశాన్ని అభివృద్ధి చేసేందుకు జగనన్న వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభించారు. పశ్చిమ ప్రకాశాన్ని అభివృద్ధి చేసేందుకు జగనన్న వెలుగొండ ప్రాజెక్ట్ ప్రారంభించరాన్నారు. రేపు జరగబోయే ఎలక్షన్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నా రాంబాబు ని, పార్లమెంట్ అభ్యర్థి గా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## 5 కోట్లు నిధులు మంజూరుకు అర్హత సాధించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు పిఎమ్ ఉష (ప్రధానమంత్రి ఉన్నత విద్యా పథకం) క్రింద 5 కోట్ల నిధులు పొందుటకు అర్హత పొందినట్లు ప్రిన్సిపాల్‌డాక్టర్ జె ఉషారాణి తెలియజేశారు. ఈ నిధులతో కళాశాలలో మరిన్ని తరగతి గదులు, టాయిలెట్స్, ప్రహరీ, హాస్టల్, ఆడిటోరియం, రన్నింగ్ ట్రాక్ నిర్మిస్తామని ఆమె తెలిపారు. ప్రభుత్వ నిధులు మంజూరుకు సహకరించిన కళాశాల విద్యా కమిషనర్ డాక్టర్ పోలా భాస్కర్‌కు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రకాశం జిల్లాలో ఈ పథకానికి అర్హత పొందిన ఏకైక కళాశాల అని ఆమె తెలిపారు. ఈ పథకం ద్వారా కళాశాలలో ఆధునిక వసతులు సమకూరుతా యని ప్రిన్సిపాల్, అధ్యాపకులు, కళాశాల అభివృద్ధి కమిటీ, విద్యార్థులు తమ ఆనందం వ్యక్తం చేశారు.

# డల్లాస్‌లో జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో గరికపాటి



దర్శి, మేజర్‌న్యూస్: అమెరికా దేశంలోని డల్లాస్‌లో జనసేన 11వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపీ, బీజేపీ క్యాడర్‌కు చెందిన పలువురు పాల్గొన్నారు.
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సం క్షేమం, అభివృద్ధిని మెరుగుపరచడానికి, మూడు రాజ కీయ పార్టీలు బిజెపి, టిడిపి, జెఎస్‌పిలు కూటమిగా ఏర్పడ్డాయి అని, 2024 అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలలో కలిసి పోటీ చేయబోతున్నాయి. పార్టీలకు, రాష్ట్ర అభివృద్ధికి మద్దతు ఇవ్వడానికి ఈ కీలక సమయంలో ఎన్నారైలుగా మన సహాయం చాలా అవసరం అని పలువురు ఎన్.ఆర్. ఐలు అభిప్రాయపడ్డారు. ఆంధ్రప్ర దేశ్‌లో గత 5 సంవత్సరాలుగా రైతులు, భవన నిర్మాణ కార్మికులు, అన్ని వర్గాల ప్రజల నుండి అనేక మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు .మన రాష్ట్రాన్ని రౌడీలు పాలిస్తున్నారు, 30 ఏళ్లు వెనక్కి పోయింది, కోలుకోవడానికి చాలా సమయం పడుతుంది. యువ తరాలకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. ఆదాయం రావడం లేదు, ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికి కూడా ప్రభుత్వం సిద్ధంగా లేదు. జనసేన, టీడీపీ నేతలు బొలిశెట్టి శ్రీని వాస్(జేఎస్పీ), పంతం నానాజీ (జేఎస్పీ), ఆరిమిల్లి రాధాకృష్ణ(టీడీపీ), జ్యోతుల నెహ్రూ(టీడీపీ) నాయ కులు ఈ సమావేశానికి జూమ్ కాల్ ద్వారా కనెక్ట్ అయ్యారు. వారు విలువైన సందేశా లను అందిం చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అడిగిన ప్రశ్నలకు వారు సమాధానమిచ్చారు. గత సంవత్సరం నుండి పవన్ కళ్యాణ్ ఓటు చీలిపోకూడదని ఒకే ఒక నినాదాన్ని చెబుతూ, ఈ కూటమిని సాధించడంలో కీలక పాత్ర పోషించారు అన్నారు. ఈ మూడు పార్టీల నుంచి పొత్తు ప్రాధాన్యతను వివరించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు ఈ కూటమిని దీర్ఘకాలం పాటు కొనసాగిస్తామని హామీ ఇచ్చారని జగన్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా సమస్యలతో సతమతమవుతోందని, ప్రజలు అధికార పార్టీకి వ్యతిరేకంగా ఉన్నారన్నారు. ఆయన డబ్బులు ఇస్తే వైసీపీకి ఓటు వేయడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. ఈసారి కేంద్ర ప్రభుత్వం, టీఆర్ఎస్ పార్టీల నుంచి ఎలాంటి మద్దతు ఉండదు. వైసీపీ ప్రభుత్వం ఎక్సైజ్ ద్వారా డబ్బును దోచుకుందని, ఎన్నికల సమయంలో ఖర్చు చేస్తారని నాయకులు పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చలేదన్నారు. వారు చెప్పినట్లుగా, ప్రభుత్వ ఉపాధ్యాయులు, రాష్ట్ర ఉద్యోగులందరూ వైసీపీకి వ్యతిరేకంగా ఉన్నారని, జగన్ కోసం వాలంటీర్లు మాత్రమే పని చేస్తారన్నారు. మాకు ఎలాంటి విభేదాలు ఉన్నా, ఈ కీలక సమ యంలో ఒకరికొకరు మద్దతివ్వాలని, కూటమి పార్టీలకు 100శాతంఓటు బదిలీ జరగాలని వారు పేర్కొన్నారు. నాయకులు పవన్ కళ్యాణ్ నిస్వార్థ సేవలను మెచ్చుకున్నారు,సీట్ల రాజీ కోసం తనను తాను తగ్గించుకున్నారు. కూటమి ఏర్పడడంలో ఆయన కీలక పాత్ర పోషించారు అన్నారు. జనసేన కార్యకర్తలు కూడా నాయకులు బూత్ స్థాయిలో బలంగా ఉండాలని, ఎన్నికల సమయంలో సరైన ఎన్నికల ప్రచారం చేయాలని సూచించారు. మేము కూడా ఇక్కడి నుండి ప్రజలను ప్రభావితం చేస్తాము. కూటమి నాయకులకు, క్యాడర్‌కు అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తాము. కుల, మతాలకు అతీతంగా తాము కూటమి అభ్యర్థికి మద్దతిస్తామని హామీ ఇవ్వడంతో పాటు వారి గెలుపునకు మనస్ఫూర్తిగా మద్దతిస్తామన్నారు. దీనికి జనసేన దర్శి అభ్యర్థి ఎన్నారై వెంకట్ ఈవెంట్కు హాల్, అతను హాజరైన వారికి విందును స్పాన్సర్ చేశాడు. ఈ కార్యక్రమానికి హాజరైన వారందరు ఎన్ఆ ర్ఐ వెంకట్‌కు ఎమ్మెల్యే సీటు రావా లని ఆకాం క్షించారు. జనసేన ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్క రించుకుని ఎన్నారై వెంకట్ కేక్ కట్ చేశారు. పలు వురు మద్దతుదారులు జై జనసేన, జై టీడీపీ, జై బీజేపీ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో డల్లాస్ బాబీ, సురేష్ లింగినేని, శ్రీరామ్ మత్తి , కిశోరె అనిచెట్టి, జనసేన డల్లాస్ నాయకులు సుగుణ్ చాగర్ల మూడి, కెసి చేకూరి, లోకేష్ కొణిదెల, చింత మనేని సుధీర్, చలసాని కిషోర్ తదితరులు పాల్గొన్నారు.